సామాజిక, రాజకీయ పక్ష పత్రిక

10 జూలై
2026

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

## బిజెపి ప్రత్యేక మిషన్‌గా తెలంగాణ















# నితిన్ నబీన్
# తెలంగాణ పర్యటన చిత్రాలు

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సంపుటి : 36 సంచిక : 16 10 జూలై 2026

Editor & Publisher : **Manthri Srinivasulu**
on behalf of Bharatiya Janata Party
Published at: Dr. Shyam Prasad Mukarjee Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.



Email:
janasandeshmag@gmail.com
janasandesh@yahoo.co.in
Web Site: www.bjpjanasandesh.org




14 **కూల్చివేతలే కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తింపు**

సాధారణంగా ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అభివృద్ధి కార్యక్రమాలతో పాలన ప్రారంభమవుతుందని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చివేతలతో పాలన ప్రారంభించిందని...

# విషయ సూచిక


మేధస్సు – నైతికత – ప్రజాసేవ... ఆదర్శ నాయకత్వానికి చిరునామా ... 05

నితిన్ నబీన్ పర్యటన: తెలంగాణ బిజెపికి నూతన దిశ ... 16

బిజెపి కార్యాలయాలు ప్రజలకు అండగా నిలిచే 'సేవా కేంద్రాలు' ... 17

భాగ్యనగర భవిష్యత్తు మార్చేందుకు మరింత బలంగా ప్రజల్లోకి వెళ్దాం! ... 18

మోదీ పాలనలో గిరిజనులకు గౌరవం ... 20

కమలం వికాసంతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యం ... 23

జెన్ జీ అంటే దేశాన్ని నిర్మించేవారు! ... 27

తెలంగాణ కాంగ్రెస్‌లో చిచ్చు రేపిన 'యాదాద్రి' ఆలయ ట్రస్ట్ బోర్డు ... 32

కల్తీ ఆహారానికి కేరాఫ్‌గా హైదరాబాద్! ... 33




07 **బిజెపి ప్రత్యేక మిషన్‌గా తెలంగాణ**

తెలంగాణను బిజెపి జాతీయ నాయకత్వం ప్రత్యేక మిషన్‌గా తీసుకుందని జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. ఆ మిషన్‌ను విజయవంతం చేసే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిజెపి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండబోతుందన్న ఆయన తెలంగాణలో బిజెపికి టైమొచ్చిందన్నారు. తెలంగాణ పర్యటనలో...

# సంపాదకీయం

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల డ్రామేశ్వరం

వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులలో తెలంగాణలో ప్రాణహిత-చేవెళ్ల గురించి గొప్పగా చెప్పుకొన్నారు. 2008లో నాటి సమైక్య రాష్ట్రం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చినా 2014 వరకు ప్రధాన బ్యారేజీ మీద పక్క రాష్ట్రంతో ఒప్పందం జరగనేలేదు, అక్కడ తట్టెడు మట్టి కూడా పోయలేదు, పర్యావరణ, అటవీ అనుమతులు కూడా పొందలేదు, అయినప్పటికీ కమిషన్ల కోసం రూ.7000 కోట్లు ఖర్చు చేసి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను దగా చేసింది. ప్రధాన బ్యారేజీతో పాటు సరైన స్టోరేజీ లేకుండా 160 టీఎంసీల నీళ్లు లిఫ్టు చేస్తామని, 16 లక్షల 40 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని, 10 టీఎంసీలు గ్రామీణ ప్రాంతాలకు, 30 టీఎంసీలు హైదరాబాద్ కు తాగునీరు, 16 టీఎంసీలు పరిశ్రమలకు ఇస్తామని ప్రగల్భాలు పలికిన అప్పటి ప్రభుత్వాన్ని కాగ్ రిపోర్టు కూడా ఎండగట్టింది. తుమ్మిడిహట్టి దగ్గర నీటి లభ్యత విషయంలో సరైన రిపోర్టు తీసుకోలేదని కాగ్ తప్పుబట్టింది.

తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజీ నిర్మిస్తే 70 శాతం పైగా మునక (దాదాపు 6వేల ఎకరాలు) మహారాష్ట్రలో ఉండడం, అందులో రెండున్నర వేల ఎకరాలు టైగర్ రిజర్వ్ ఫారెస్టులు ఉండడంతో బ్యారేజీ ఎత్తుపై ఒప్పందానికి పెద్ద అడ్డంకిగా మారింది. దీంతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు మొదటికే ముప్పు రావడంతో 2014లో తెలంగాణలో అధికారంలోకి వచ్చినా కేసీఆర్ ప్రభుత్వం, ఈ విషయాలతో పాటు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని, ప్రధాన బ్యారేజీని కాళేశ్వరం దిగువకు మార్చడం సరైనదే అని సాగునీటి రంగ నిపుణుల అభిప్రాయం. అయితే, ఇప్పుడున్న మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కేసీఆర్ ప్రభుత్వం సాయిల్ టెస్టు చేయించలేదు, హైడ్రాలజీ విషయంలో సరైన పద్ధతి పాటించలేదు, నిపుణులైన ఇంజనీర్ల సలహాలు తీసుకోలేదు, పైగా మూర్ఖపు నిర్ణయాలు, అవినీతి ఎజెండా! వీటికి అదనంగా మేడిగడ్డతో పాటు సుందిళ్ల, అన్నారం బ్యారేజీల డిజైన్లు, నిర్మాణాలు, నిర్వహణ లోపభూయిష్టంగా ఉండడం నేటి ఈ దురదృష్టకర పరిస్థితికి కారణం. సీడబ్ల్యూసీ అనుమతి రాకముందే బ్యారేజీ నిర్మాణం చేపట్టడం కేసీఆర్ ప్రభుత్వ దురుద్దేశాలకు నిదర్శనం. ఫలితం సుస్పష్టం. 2014 నుంచి మహారాష్ట్రలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణ సాగునీటికి సహకరించినప్పటికీ కల్వకుంట్ల కుటుంబ దోపిడీ, కేసీఆర్ నియంతృత్వ విధానాల వల్ల దాదాపు లక్ష కోట్లు అప్పు తెలంగాణ మెడకు చుట్టుకోవడమే కాదు, కట్టిన నాలుగేళ్లలో ప్రాజెక్టు ప్రధాన బ్యారేజీ మేడిగడ్డ కుంగిపోయింది.

వరుణ దేవుడి దయతో 2019 నుంచి 2025 వరకు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడంతో వరి పంట అధిక దిగుబడి వచ్చింది. అయితే, వరుణదేవుడి దయతో పండిన పంటను కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల పండిందని పెద్దఎత్తున గోబెల్స్ ప్రచారం చేయడంతో, అది నిజమే అన్న అపోహ ప్రజల మనసుల్లోనూ నాటుకుంది. 2023 నవంబర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ గెలవడంతో తదనంతరం 2024-25లో కూడా ఈ సమృద్ధి వర్షాలతోనే, మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఒక్క చుక్క నీరు లిఫ్టు చేయకపోయినప్పటికీ అంతకన్నా ఎక్కువ భూమి సాగవడం, దిగుమతి కూడా మరింత రావడంతో తెలంగాణలో పెరిగిన సాగు, వరి దిగుబడికి కారణం కాళేశ్వరం బ్యారేజీ ఎంత మాత్రం కాదనేది స్పష్టమైంది. అప్పటి వరకు బీఆర్ఎస్ దోపిడీ నాయకులు డబ్బా కొట్టుకున్న విషయం మోసం అని రుజువైంది.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే కుంగిపోయిన మేడిగడ్డతో పాటు సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను పరిశీలించిన ఎన్డీఎస్ఏ బృందం వాటి డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్ర లోపాలు ఉన్నాయని స్పష్టంగా నివేదిక ఇవ్వడంతో బీఆర్ఎస్ దోపిడీ, దగా బయటపడింది. ఆ మూడు బ్యారేజీలతో పాటు కన్నెపల్లి పంప్ హౌజ్ సత్వరమే, సరైన రీతిలో రిపైర్లు చేయాలని ఎన్డీఎస్ఏ చెప్పినప్పటికీ, రేవంత్ ప్రభుత్వం దుర్బుద్ధితో వాటి రిపైర్లు/పునర్నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఇప్పుడు వచ్చిన ఎల్ నినో కరువులో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యాలు, రాజకీయ దురుద్దేశాల వల్ల ఉత్తర తెలంగాణ రైతాంగం నష్టపోతున్నది.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్వకుంట్ల కుటుంబ దోపిడీలో, ముఖ్యంగా కాళేశ్వరం దోపిడీలో కమిషన్ల కోసం కమిషన్ వేసి, లోపభూయిష్టంగా విచారణ జరిపి, కమిషన్లు దొబ్బి, కేసులను నిర్వీర్యం చేసి, బీఆర్ఎస్ నాయకులను రక్షిస్తూ బ్యారేజీలు, పంపుహౌజ్ రిపైర్లు సకాలంలో చేయక రైతాంగాన్ని ఘోరంగా శిక్షిస్తోంది. రైతులకే కాకుండా హైదరాబాద్ ప్రజల తాగునీటికి కూడా పెను ప్రమాదం వచ్చే పరిస్థితి ఈ తెలంగాణ కాంగ్రెస్ ఘోర వైఫల్యాల వల్ల ఏర్పడుతుంది.

కాళేశ్వరం దోపిడీలో అసలు బాధ్యుడు కేసీఆర్ ఫాంహౌజ్ లో పడుకుంటే, మరో బాధ్యుడు హరీష్ రావు మాయల ఫకీరు వేషాలు వేస్తూ ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా కట్టిన ప్రాజెక్టు కుంగిపోవడానికి బాధ్యత తీసుకోవడం లేదు. రబ్బరు చెప్పలు, ట్రంకు డబ్బాలతో వెలమ హాస్టల్ నుంచి వచ్చిన హరీష్ లక్ష కోట్లకు ఎలా ఎదిగాడన్న ప్రశ్నలకు జవాబు చెప్పకుండా, ఇప్పుడు మూడు నెలలు అవకాశం ఇస్తే తెలంగాణను సస్యశ్యామలం చేస్తానని చెప్పడం సిగ్గుచేటు. ఈయనను మించి వారం రోజుల్లో తెలంగాణ ప్రాజెక్టులు నింపుతామనడం డ్రామారావు మూర్ఖత్వానికి, అహంకారానికి నిదర్శనం. ఈ రెండు పార్టీలు (కాంగ్రెస్, బీఆర్ఎస్) ప్రాణహిత-చేవెళ్ల, కాళేశ్వరంతో తెలంగాణ ప్రజలను దగా చేసి, దోపిడీ చేసి ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టు రోజుకో కొత్త డ్రామా చేస్తూ, ఈ కాళేశ్వరాన్ని డ్రామేశ్వరంగా మార్చేస్తున్నారు.



సంపద విషయంలో తృప్తి పడడం ఉత్తమం, జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం : డా. సర్వేపల్లి రాధాకృష్ణన్

# మేధస్సు - నైతికత - ప్రజాసేవ... ఆదర్శ నాయకత్వానికి చిరునామా

## శ్యామాప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా జూలై 6న ప్రచురితమైన వ్యాసం

**నరేంద్ర మోదీ**
భారత ప్రధాని



ఇవాళ తేదీ జూలై 6... జాతీయవాదం, నిస్వార్థ సేవ వంటి ఆదర్శాలకు ప్రాణమిచ్చే అసంఖ్యాక ప్రజానీకానికి ఇదొక ప్రత్యేక దినం. అంతులేని సాహసానికి, భరతమాతపై అత్యంత ఆరాధన భావనకు కాలాతీత నిదర్శనంగా నిలిచిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి ఈ రోజే. ఆధునిక భారతంలో మేధస్సు, ప్రజాసేవ, నైతిక విశ్వాసమనే లక్షణాల అద్భుత సమ్మేళనం ఇంతగా మూర్తీభవించిన ఆయన వంటి నాయకులు దేశంలో చాలా అరుదు. ఆయన సంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ సకల సౌఖ్యాలనూ వదులుకుని త్యాగం, జాతి సేవ దిశగా ఆయన అంతరాత్మ నడిపించింది. వలసవాదం, మతతత్వం, మానవతా సమస్యలు వంటివి కమ్ముకున్న నాటి కల్లోల కాలంలో ఒక మూగ ప్రేక్షకునిగా మిగిలిపోవడం తగదని ఆయన దృఢంగా విశ్వసించారు. ఈ ప్రస్థానంలో ఆయన తొలుత పసికందుగా ఉన్న బిడ్డను, ఆ తర్వాత భార్యను కోల్పోయారు.

డా. ముఖర్జీ ప్రజా జీవనాన్ని అన్నింటికన్నా ఎక్కువగా నిర్వచించిన ఆదర్శం ఏదైనా ఉందంటే– అవిభాజ్య భారత్ దిశగా ఆయన దీక్ష. దేశ విభజన సంక్షోభ సమయాన పశ్చిమ బెంగాల్ భారత్‌లో అంతర్భాగంగా ఉండాలని ఆయన ప్రగాఢంగా ఆకాంక్షించారు. ఆనాడు దృఢంగా నిలబడిన ఆయన విశ్వాసమే కొన్నేళ్ల తర్వాత ఆయనను జమ్మూకాశ్మీర్ వైపు నడిపింది. ఆ క్రమంలో జైలుపాలైనా ఆ జీవితం ఆయన ఉత్సాహాన్ని నీరుగార్చలేక పోయింది. కారాగార ఏకాంతం ఆయనను ఎంతమాత్రం కుంగదీయలేదు. ఏ ప్రజల ఆశయాన్ని తనదిగా చేసుకున్నారో వారికి అత్యంత దూరంగా, నిర్బంధంలోనే ఆయన జీవితం హఠాత్తుగా ముగిసింది. ఆచార్య వినోబా భావే చెప్పినట్లు తాను విశ్వసించిన ఆదర్శం కోసం డా. ముఖర్జీ ఆత్మార్పణకు వెనుదీయలేదు. అటుపైన ఎన్నో ఏళ్ల తర్వాత 2019లో ఆర్టికల్ 370, 35 (ఎ) ల రద్దు ఆయన అమరత్వానికి అత్యంత సముచిత నివాళి అనడంలో సందేహం లేదు. ఆయన ఎప్పుడూ దేశానికే ప్రథమ స్థానమిచ్చారు. భారతీయ విలువలకే పెద్ద పీట వేశారు. తదనుగుణమైన సంస్థలకు రూపమివ్వడం ద్వారా ఆయన ఈ లక్ష్యం సాధించారు. అత్యంత పిన్న వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి ఉపకులపతి అయ్యారు. తనదైన శైలిలో, దేశభక్తి, భవిష్యత్ దృక్పథంతో కూడిన అనేక సానుకూల మార్పులు తెచ్చారు. ఓ సారి విద్యావేత్తల సదస్సులో ప్రసంగించిన సందర్భంగా 'భవిష్యత్ గుమాస్తాలను, తక్కువ జీతాలు పొందే సిబ్బందిని ఉత్పత్తి చేసే కర్మాగారాలుగా విద్యా సంస్థలను చిన్న చూపు చూడటం తగదు. స్థానిక సంస్థలు, పురపాలక, రాష్ట్ర, కేంద్ర చట్టసభలను నడిపించగల ఉద్దండులుగా విద్యార్థులను మనం తీర్చిదిద్దాలి. అదే తరహాలో ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక తదితర జనజీవన ప్రాధాన్య రంగాల వ్యవహారాలను నడిపించగల సమర్థులుగా తయారు చేయాలి' అని కుండబద్దలు కొట్టారు. అప్పట్లో 'భారతీయ జనసంఘ్'ను తీర్చిదిద్దాలని డా. ముఖర్జీ నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాభవం ఉచ్ఛస్థాయిలో ఉన్న సమయాన మనవైన సాంస్కృతిక మూలాలకు కట్టుబడుతూనే దేశ ప్రగతి కోసం గళం విప్పే ప్రత్యామ్నాయ స్వరం ఒకటి అవసరమని ఆయన భావించారు. అది ఓ చిన్న దివ్వెలాంటిదైనా పరవాలేదని భావించారేమో అన్నట్లుగా దాని చిహ్నంగా 'మట్టి దీపం' గుర్తును ఆయన ఎంచుకోవడం గమనార్హం.



ఆయనకు దేశ ప్రగతిపై గల అవగాహన ఎంతటిదో భారత తొలి పరిశ్రమలు–పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఆయన పదవీకాలం వెల్లడిస్తుంది. ఒక రాజనీతిజ్ఞుడిగా, నిజాయితీ, మానవతా దృక్పథం కలగలసిన నాయకుడుగా ఆయన సామర్థ్యం స్పష్టమవుతుంది. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, సింద్రీ ఫెర్టిలైజర్ ప్లాంట్, పటిష్ట పారిశ్రామిక విధానం వంటి మార్గదర్శక కార్యక్రమాల ద్వారా ఆధునిక పారిశ్రామిక భారతానికి పునాదులు వేశారు. అదే సమయంలో భారత సంప్రదాయ బలాలు నిర్లక్ష్యానికి గురికాకుండా చూసుకున్నారు. చేనేత, కుటీర పరిశ్రమలు, కళారంగం వంటి వాటికీ ఆయన మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా నేనొక వ్యక్తిగత అనుభవాన్ని పంచుకోవాలని భావిస్తున్నాను. స్వావలంబనపై విస్పష్ట దార్శనికతతో డా. ముఖర్జీ స్థాపించిన సింద్రీ కర్మాగారాన్ని అనేక దశాబ్దాల పాటు దేశాన్నేలిన పాలకులు నిర్లక్ష్యం చేశారు. ఈ నేపథ్యంలో దాని పునరుద్ధరణలో తోడ్పడే అవకాశం మా ప్రభుత్వానికి లభించడం నాకు దక్కిన గౌరవంగా నేను భావిస్తున్నాను. ఆ కార్యక్రమంలో పాల్గొనడం నా జీవితంలోని అత్యంత ప్రత్యేక క్షణాలలో ఒకటిగా నిలిపోయిందంటే అతిశయోక్తి కాబోదు.

ప్రజాస్వామ్య స్ఫూర్తికి డా. ముఖర్జీ ప్రతిరూపంగా నిలిచారు. తొలిదశలో దేశ పురోగమన బాధ్యత రాజకీయ విభేదాలకు అతీతమనే సత్యాన్ని విశ్వసించి నెహ్రూ మంత్రిమండలిలో చేరారు. ఆ పదవిలో ఉన్నంత కాలం చిత్తశుద్ధితో, నిర్మాణాత్మక స్ఫూర్తితో సేవలందించారు. కానీ, జాతీయ ప్రాధాన్యంగల అంశాల్లో భిన్న మార్గం సముచితమని భావించిన వేళ గౌరవప్రదంగా పదవిని త్యజించారు. దేశానికి ఏది అవసరమో దానికి సంబంధించిన రాజకీయ కార్యకలాపాలకు పూర్తి నిబద్ధతతో అంకితమయ్యారు. నెహ్రూ 75 ఏళ్ల కిందటే భావ ప్రకటనా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడితో సమానమైన తొలి రాజ్యాంగ సవరణను తెచ్చారు. దాన్ని డా. ముఖర్జీ నిర్ద్వంద్వంగా వ్యతిరేకించారు. కాంగ్రెస్ మనోభావన ఏమిటో ఆయన పూర్తిగా అవగతం చేసుకున్నారు. అదే పూర్తిగా సరైనదని కూడా నిరూపితమైంది. అలనాడు... 75 ఏళ్ల కిందట తొలి సవరణ తెచ్చిన వారే 1975లో ఎమర్జన్సీకి కూడా కారకులయ్యారు.

మానవతా వాదాన్ని సమున్నతంగా నిలపడంలోనూ ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. బెంగాల్లో 1943నాటి అత్యంత ఘోరమైన కరవు విజృంభించినపుడు ఆయన బాధితుల సేవలో పూర్తిగా నిమగ్నమయ్యారు. ప్రజలకు ఆహారం సమకూర్చడం కోసం అనేక స్వచ్ఛంద వంటశాలలు, సహాయ శిబిరాలు ఏర్పాటు చేసేలా అవిరళ కృషి చేశారు. ప్రజల దుఃస్థితి చూసి నిలువెల్లా చలించిపోయిన ఆయన, వలస పాలకుల నిర్దాక్షిణ్య వైఖరిని తీవ్రంగా నిరసించారు. 'పంచషేర్ మన్వంతర్' పేరిట తాను రాసిన పుస్తకంలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. అంతకుముందు 1942లో మేదినీపూర్‌ను ఒక మహా తుఫాను వణికించినపుడు పరిస్థితుల పునరుద్ధరణ దిశగా ఆయన కృషికి విస్తృత ప్రశంసలు లభించాయి.

ఆ రోజుల్లో కలకత్తాలోని ఓ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో యువతను ఉద్దేశించి మాట్లాడుతూ– 'మీరు ఏ పని చేపట్టినా శ్రద్ధగా, క్షుణ్ణంగా, అర్థవంతంగా చేయండి. ఏ పనినీ అర్ధాంతరంగా వదిలేయకండి. అరకొర ఫలితంతో సంతృప్తి చెందకండి. మీ అత్యుత్తమ కృషితో సత్ఫలితం సిద్ధించే దాకా పట్టువీడకండి' అని ఆయన పిలుపునిచ్చారు. దేశం ఇవాళ వికసిత భారత్ స్వప్న సాకారం దిశగా పురోగమిస్తున్న తరుణాన... ఆయన ప్రగాఢంగా విశ్వసించిన శక్తియుత, సమైక్య, ఆత్మవిశ్వాసపూరిత, కరుణామయ దేశ నిర్మాణానికి నిత్యం కృషి చేయడమే ఆయనకు మనం అర్పించగల అత్యుత్తమ నివాళి. ఈ నేపథ్యంలో యువత నేటి సందర్భానికి తగినట్లు డా. ముఖర్జీ ఆశయాలకు న్యాయం చేసేందుకు అహరహం శ్రమిస్తారని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. ■



జూలై 6న జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, చిత్రంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పాటిల్ తదితరులు



భువన

# బిజెపి ప్రత్యేక మిషన్‌గా తెలంగాణ

తెలంగాణను బిజెపి జాతీయ నాయకత్వం ప్రత్యేక మిషన్‌గా తీసుకుందని జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. ఆ మిషన్‌ను విజయవంతం చేసే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిజెపి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండబోతుందన్న ఆయన తెలంగాణలో బిజెపికి టైమొచ్చిందన్నారు. తెలంగాణ పర్యటనలో కార్యకర్తల ఉత్సాహం, ప్రజల్లో నెలకొన్న విశ్వాసం చూస్తే ఈ నమ్మకం కలిగిందన్నారు. జూన్ 30న మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్కేసర్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నితిన్ నబీన్ సుదీర్ఘంగా ప్రసంగిస్తూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, "ఏకాత్మ మానవ దర్శనం", "అంత్యోదయ" సిద్ధాంతాలను ప్రవచించిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, విలువలతో కూడిన రాజకీయాలు, సుపరిపాలన నమూనా అందించిన భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయిలను స్మరించుకున్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ "ఏక్ భారత్", పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ "అంత్యోదయ", అటల్ బిహారీ వాజ్‌పేయి "సుపరిపాలన" అనే మూడు మహోన్నత సిద్ధాంతాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆచరణలో పెడుతూ ఆధునిక భారత నిర్మాణానికి నాయకత్వం వహిస్తున్నారని అన్నారు.

**కార్యకర్తలే బిజెపి బలం**

రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నితిన్ నబీన్ ప్రసంగిస్తూ.. "రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన మీరందరూ కేవలం కార్యకర్తలు మాత్రమే కాదు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దూతలు, సంస్థను బలోపేతం చేసే శక్తులు, తెలంగాణ ప్రజలు రాష్ట్ర ఏర్పాటు సమయంలో కన్న కలలను సాకారం చేసే సేనానులు. తెలంగాణ ప్రజలు ఆకాంక్షించిన అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించాలనే సంకల్పాన్ని ఈ కార్యవర్గ సమావేశం ద్వారా మనమంతా చేయాలి. బిజెపి కార్యకర్తగా మన ప్రయాణం కేవలం రాజకీయ ప్రయాణం కాదు. అది సిద్ధాంతాల కోసం చేసే ప్రయాణం, త్యాగం కోసం చేసే ప్రయాణం, తపస్సుతో కూడిన ప్రయాణం, దేశానికే తొలి ప్రాధాన్యతగా భావించే జాతీయవాద ప్రయాణం. ఆ మహత్తర

ప్రయాణంలో మనమంతా భాగస్వాములం.

నేడు మీరు చూస్తున్న బిజెపి అనే మహా వటవృక్షం కార్యకర్తల అంకితభావం, కష్టానికి, శ్రమకు ప్రతిఫలం. 1980లో స్థాపించిన బిజెపి తన తొలి లోక్‌సభ ఎన్నికల్లో కేవలం ఇద్దరు ఎంపీలను మాత్రమే గెలిపించుకోగలిగింది. అలాంటి పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగింది. ఈ ఘనత పూర్తిగా బూత్ స్థాయి వరకు నిరంతరం శ్రమిస్తూ కమలాన్ని వికసింపజేసిన ప్రతి కార్యకర్తకే దక్కుతుంది. గత 12 సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తికి చేరేలా చేసిన సంకల్పం విజయవంతమైంది. "ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్" అనే భావనను సాకారం చేశారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత త్రివర్ణ పతాకం గౌరవంగా రెపరెపలాడేలా, దాని గౌరవానికి ఎవరూ భంగం కలిగించలేని విధంగా దేశ గౌరవాన్ని కాపాడే సంకల్పాన్ని కూడా విజయవంతంగా అమలు చేశారు. సుపరిపాలన గురించి మనం గర్వంగా మాట్లాడగలుగుతున్నామంటే, గత 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యంత నిజాయితీ, నిబద్ధతతో పాలన అందించడమే కారణం. అయితే, మనం సాధించిన విజయాలతోనే సంతృప్తి చెందే పరిస్థితి లేదు. ఇంకా ఎన్నో



సవాళ్లు మన ముందున్నాయి. విజయం సాధించామని భావించి మన గమ్యాన్ని చేరుకున్నామని అనుకోవడం సరికాదు. ఇంకా ఎంతో పోరాటం చేయాల్సి ఉంది. స్వామి వివేకానంద కలలు కన్నట్లు భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి చేర్చే లక్ష్యాన్ని మనం సాధించాల్సి ఉంది. అందుకే ఇక్కడకు వచ్చిన ప్రతి కార్యకర్తకు నేను ఒక పిలుపునిస్తున్నాను. 2047 నాటికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేయాలంటే, ఈ తరానికి చెందిన ప్రతి కార్యకర్త తన సంపూర్ణ శక్తిసామర్థ్యాలను వినియోగించాలి. అంకితభావం, సంకల్పం, నిరంతర కృషితో ముందుకు సాగి అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలి.

1984లో బిజెపికి కేవలం రెండు లోక్‌సభ స్థానాలే వచ్చినప్పుడు కూడా మనం నిరాశ చెందలేదు. పోరాటాన్నే ఎంచుకున్నాం. పార్టీయే మన మార్గంగా, పార్టీయే మన బలంగా భావించి ముందుకు సాగాం. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోగలిగితే ఒకరోజు భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదుగుతామనే అచంచల విశ్వాసంతో పనిచేశాం. ఆనాడు రెండు సీట్లు మాత్రమే వచ్చినా మన సిద్ధాంతాల్లో ఎలాంటి మార్పు రాలేదు. మన విధానాల్లో ఎలాంటి తడబాటు కనిపించలేదు. ఆనాడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానం చేసిన కాశ్మీర్ మనదే అనే సంకల్పంతో ముందుకు సాగాం. ఆ సంకల్పాన్ని నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సాకారం చేయగలిగాం. తపస్సు, త్యాగం, కఠోర శ్రమ ద్వారానే ఫలితాలను సాధించగలమనే నమ్మకంతో ముందుకు సాగే పార్టీ భారతీయ జనతా పార్టీ. అదే మన కార్యకర్తల అసలైన బలం.

### బెంగాల్ గెలుపు ఎలా సాధ్యమైందంటే..

2024 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో దాదాపు 35 శాతం ఓట్లను సాధించి బిజెపి బలమైన ఉనికిని చాటుకుంది. ఇది తెలంగాణ ప్రజల్లో పార్టీపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనం. అయితే మన ప్రయాణం ఇంకా ముగియలేదు. ఇంకా ఎన్నో పోరాటాలు మన ముందున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో విజయం ఎలా సాధించామని చాలామంది అడుగుతారు. వారికి నేను చెప్పేది ఏమిటంటే, ఆ విజయానికి కారణం మన సిద్ధాంతం, నాయకత్వం, కార్యకర్తల

అపారమైన కృషి. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మభూమిని విధ్వంసకర పాలన నుంచి విముక్తి చేయాలనే సంకల్పానికి బిజెపి విజయం ఒక ప్రారంభం. ఆయన కలలు కన్న పశ్చిమ బెంగాల్‌ను రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం తప్పకుండా నిర్మిస్తుంది. 2016లో పశ్చిమ బెంగాల్‌లో మనకు కేవలం ముగ్గురు ఎమ్మెల్యేలే ఉన్నారు. అయినప్పటికీ మన కార్యకర్తలు పోరాటాన్ని విడిచిపెట్టలేదు. 2021 ఎన్నికలను కూడా అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఎదుర్కొన్నారు. ఎన్నో హింసాత్మక ఘటనలు జరిగినా, మన కార్యకర్తలు వేధింపులకు గురైనా, ఎన్నో కష్టాలు ఎదురైనా వారు తమ సంకల్పాన్ని విడిచిపెట్టలేదు. అందుకే నేడు పశ్చిమ బెంగాల్ విజయం సందేశాన్ని మీ ముందుకు తీసుకొచ్చాను. ఆ అచంచల సంకల్పమే నేడు పశ్చిమ బెంగాల్‌లో కమలం వికసించడానికి కారణమైంది. ఆ విజయ ఘనత పూర్తిగా కార్యకర్తలదే.

బిజెపి కార్యకర్తలు ప్రజల కోసం వీధుల్లోకి వచ్చారు. లాఠీ దెబ్బలు తిన్నారు. జైళ్లకు వెళ్లారు. ఎంతో మంది రక్తం చిందించారు. మానసిక వేధింపులను కూడా భరించారు. అక్కడి ప్రభుత్వం మన తల్లులు, సోదరీమణులను కూడా వేధించింది. అయినప్పటికీ కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు పూర్తిగా మౌనంగా నిలిచాయి. నేడు వారు ఎన్నో మాటలు మాట్లాడుతున్నారు. కానీ పశ్చిమ బెంగాల్‌లో ప్రజలు బాధలు పడుతున్నప్పుడు, మన కార్యకర్తలపై దాడులు జరుగుతున్నప్పుడు, మహిళల గౌరవం దెబ్బతింటున్నప్పుడు ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా వారి తరపున మాట్లాడలేదు. ప్రతిపక్షం మొత్తం మౌనంగా ఉండిపోయింది. దేశ మహిళల గౌరవం, ప్రజల ఆత్మగౌరవం గురించి ఆలోచించే మనస్తత్వం వారికి లేదు. వారికి అధికారం మాత్రమే ముఖ్యం. అందుకే ప్రజలు వారిని వరుసగా తిరస్కరిస్తూ అధికారానికి దూరం చేస్తున్నారు.

తెలంగాణ అనేది ప్రారంభం నుంచే కమలం వికసించిన రాష్ట్రం. నేడు దేశంలోని 22 రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలు ప్రజాసేవ చేస్తున్నాయంటే, దానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థ నాయకత్వమే కారణం. దేశ ప్రజలు ఆ నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. అయితే, కాంగ్రెస్ వైఫల్యాలనే మన ఎన్నికల అజెండాగా చేసుకోం. గత 12 సంవత్సరాల్లో మన ప్రభుత్వం దేశంలో తీసుకొచ్చిన అభివృద్ధి, మార్పు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలనే ప్రజల ముందుకు తీసుకెళ్తాం. మన పనితీరే మన ఎన్నికల అజెండా. మోదీ ప్రభుత్వ ప్రత్యేకత ఏమిటంటే, మనం చెప్పిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటాం. అందుకే దేశవ్యాప్తంగా 'మోదీ హై తో ముమ్కిన్ హై' అనే నినాదం ప్రజల్లో బలంగా వెళ్లింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్యారంటీ అంటే గ్యారంటీగా అమలయ్యే గ్యారంటీ. కాంగ్రెస్ గ్యారంటీ అంటే ఎప్పటికీ నెరవేరదనే గ్యారంటీ అనే విషయం దేశ ప్రజలకు బాగా అర్థమైంది. దేశంలో ఏయే రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయో అక్కడ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం. మనం శంకుస్థాపన చేసిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసి ప్రారంభించే బాధ్యతను కూడా మన ప్రభుత్వాలే నిర్వర్తించాయి. కానీ తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ప్రజలకు అమలుకు నోచుకోని హామీలు ఇచ్చింది.. ఇప్పటిదాకా అమలు చేయలేదు.

## రాష్ట్ర అభివృద్ధికి విశేష ప్రాధాన్యం

తెలంగాణ అభివృద్ధికి కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం విశేష ప్రాధాన్యం ఇచ్చింది. రాష్ట్రంలోని 30 లక్షలకు పైగా రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. 33 లక్షలకు పైగా రైతులు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రుణాలను పొందుతున్నారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు పసుపు సాగు చేసే రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలను కల్పించే దిశగా కీలక అడుగుగా నిలిచింది. తెలంగాణలో 83 లక్షలకు పైగా ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేశాం. అలాగే పేదల ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలో 1.32 కోట్లకు పైగా జన్ ధన్ బ్యాంకు ఖాతాలు తెరిపించాం. తెలంగాణ యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంది. ముద్రా యోజన ద్వారా రూ.86,800 కోట్లకు పైగా రుణ సాయాన్ని అందించి యువతను ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో భాగస్వాములుగా తీర్చిదిద్దుతోంది.

ఒకప్పుడు టీ అమ్మే వ్యక్తి కొడుకు దేశ ప్రధానమంత్రి ఎలా అవుతాడని కొందరు ప్రశ్నించారు. కానీ టీ అమ్మిన వ్యక్తి కొడుకుకే చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు ఎదుర్కొనే కష్టాలు బాగా తెలుసు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారి సమస్యలను అర్థం చేసుకుని ప్రత్యేక పథకాలను అమలు

చేశారు. దేశవ్యాప్తంగా పీఎం స్వనిధి యోజన ద్వారా 75 లక్షల మంది వీధి వ్యాపారులకు లబ్ధి చేకూరగా, వారిలో తెలంగాణకు చెందిన సుమారు 7.5 లక్షల మంది వీధి వ్యాపారులు కూడా ఉన్నారు. నేను ఈ గణాంకాలను ప్రస్తావించడం వెనుక ఉద్దేశం ఒక్కటే. తెలంగాణ అభివృద్ధిలో బిజెపి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, చేస్తున్న కృషికి ఇవే నిదర్శనాలు. తెలంగాణ ప్రజలు ఎప్పుడెప్పుడు మనల్ని ఆశీర్వదించారో, అప్పుడు మనం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం. అధికారాన్ని మనం సేవకు సాధనంగా చూస్తాం. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజాసేవే మన ధ్యేయం. అందుకే తెలంగాణలో బీబీనగర్ ఎయిమ్స్‌ను ఏర్పాటు చేశాం. అలాగే సమ్మక్క–సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో 23కు పైగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి సేవలందిస్తున్నాయి.

మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేకపోయింది. ఈ ప్రజావ్యతిరేక, నిద్రాణ ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వాదంతో గద్దెదించాల్సిన అవసరం ఉంది. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చారా? మహిళలకు ప్రకటించిన ఆర్థిక సహాయం అందించారా? అని ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద సమాధానం ఉండదు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితిలో వారు ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం కన్నా ఢిల్లీ దర్బార్‌ను సంతోషపెట్టడానికే ఎక్కువ ప్రాధాన్యం



ఇస్తున్నారు. తెలంగాణను ఏటీఎంలా ఉపయోగించి ఢిల్లీలో తమ రాజకీయాలను నడిపిస్తున్నారు. నిజంగా తెలంగాణ ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే, ఇచ్చిన హామీలన్నీ ఇప్పటికే ప్రజలకు చేరేవి. నేడు గ్యారంటీల పోస్టర్లు మాత్రం కనిపిస్తున్నాయి. కానీ ఆ గ్యారంటీల ప్రయోజనాలు మాత్రం ప్రజలకు అందలేదు. ఈ వాస్తవాన్ని ప్రతి ఇంటికీ, ప్రతి ప్రజానీకానికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

దేశవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలను అమలు చేసి పన్నుల వ్యవస్థను సరళీకృతం చేశాం. అలాగే ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచి మధ్యతరగతి, సామాన్య ప్రజల జీవితాల్లో ఆర్థిక ఊరట కల్పించే చర్యలు తీసుకున్నాం. కానీ తెలంగాణలో మాత్రం అక్రమ వసూళ్ల ద్వారా ప్రజల కష్టార్జిత ధనాన్ని దోచుకుని ఢిల్లీ దర్బార్‌కు తరలించే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుండటం బాధాకరం. తెలంగాణ ప్రజల శ్రమతో సంపాదించిన ఒక్క రూపాయి కూడా అక్రమ వసూళ్లకు గురికాకూడదు. ప్రజలను దోచుకునే ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వాదంతో గద్దె దించేందుకు బిజెపి కట్టుబడి ఉంది. మన పోరాట దిశను ఇప్పటికే నిర్ణయించుకున్నాం. గల్లీ నుంచి అసెంబ్లీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ఈ ప్రభుత్వ కౌంట్‌డౌన్ నేటి నుంచే ప్రారంభమైందని విశ్వసిస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి రూపాయి ఖర్చుకు, ప్రతి నిర్ణయానికి, ప్రతి అవినీతి వ్యవహారానికి ప్రజల తరఫున బిజెపి కార్యకర్తలు పూర్తి లెక్క అడగాలి. అందుకు మీరందరూ సిద్ధంగా ఉండాలి.

## కుమ్మక్కయిన మూడు పార్టీలు

తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, కుటుంబ పాలనను దాటి ముందుకు వెళ్లలేకపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి ఆ ప్రభుత్వ పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. అవినీతి అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే అవినీతి అనే స్థాయికి ఆ పార్టీ చేరుకుంది. నేడు నేరమయ రాజకీయాలకు కూడా కాంగ్రెస్ ప్రతీకగా మారుతోంది. దేశ వ్యతిరేక శక్తులకు, దేశాన్ని విభజించే ఆలోచనలకు మద్దతు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ తన నిజ స్వరూపాన్ని మరోసారి


అసూయ అగ్ని కణం వంటిది, అది అంటుకున్న వారిని దహించేస్తుంది: గౌతమ బుద్ధుడు



బయటపెడుతోంది. అందుకే అవినీతి, నేరమయ రాజకీయాలు అనే రెండు మచ్చలతో కాంగ్రెస్ గుర్తింపు పొందుతోంది. ఇటీవల మూసీ రివర్‌ఫ్రంట్ పేరుతో చేపట్టిన ప్రాజెక్టులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తన పాత అవినీతి సంప్రదాయాన్నే కొనసాగిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా ధనాన్ని దోచుకునే మరో అవకాశంగా దానిని మలుస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణ ప్రజల కష్టార్జిత ధనాన్ని ప్రజల సంక్షేమానికి కాకుండా ఇతర రాజకీయ అవసరాలకు వినియోగిస్తే బిజెపి కార్యకర్తలు ప్రతి రూపాయికి లెక్క అడుగుతారు.

తెలంగాణలో మజ్లిస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ కుమ్మక్కును ప్రజలు గమనిస్తున్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే ఏ ప్రయత్నాన్నైనా బిజెపి పూర్తిగా వ్యతిరేకిస్తుంది. భవిష్యత్తులో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే మత ప్రాతిపదికన ఇచ్చే రిజర్వేషన్లను రద్దు చేసి, ఆ ప్రయోజనాలను ఎస్సీ, బీసీ, ఎస్టీ వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటాం. సమాజంలో ఇంకా అభివృద్ధి ఫలాలు పూర్తిగా అందని వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడమే మన లక్ష్యం. దేశవ్యాప్తంగా 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడం ద్వారా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన "అంత్యోదయ" సిద్ధాంతాన్ని మోదీ ప్రభుత్వం ఆచరణలో పెట్టింది. భారతీయ సంస్కృతి, చారిత్రక వారసత్వం, సనాతన సంప్రదాయాలను పరిరక్షించి పునరుజ్జీవింపజేయడానికి మన ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. దేశ సంస్కృతికి గౌరవం తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేసింది. తెలంగాణలో హిందూ దేవాలయాలు, దేవతల పట్ల అవమానకర ఘటనలు చోటుచేసుకున్నాయి. అయ్యప్ప స్వామి ఆలయంపై జరిగిన దాడి వంటి ఘటనలను బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది. అలాంటి ఘటనలకు బాధ్యులైన వారిని ప్రజాస్వామ్యబద్ధంగా నిలదీద్దాం. ప్రజలు ఇప్పటికే కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజల ఆకాంక్షలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్తూ తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా భారతీయ జనతా పార్టీ ఎదుగుతుంది. కుటుంబ పాలన, అవినీతి, హామీల అమలులో వైఫల్యం వంటి రాజకీయాలకు ముగింపు పలకాలంటే మనమంతా మరింత శక్తివంతంగా పోరాటానికి సిద్ధం కావాలి.

కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల రాజకీయాల్లో మూడు ఉమ్మడి లక్షణాలు —అవినీతి, కుటుంబ పాలన, హామీల అమలులో వైఫల్యం ఉన్నాయి. అదే సమయంలో వారు సంతుష్టీకరణ రాజకీయాలపై ఆధారపడితే, బిజెపి రాజకీయాలు ప్రతి పౌరుడిని సంతృప్తిపరిచే సమగ్ర అభివృద్ధిపై ఆధారపడి ఉంటాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్" అనే మంత్రంతోనే ప్రజల మధ్యకు వెళ్దాం. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ సేవాభావంతో పనిచేయడమే భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం.

### నెరవేరని ఆకాంక్షలు

తెలంగాణ ఏ ఆకాంక్షతో ఏర్పడిందో, ఆ కల ఇంకా పూర్తిగా సాకారం కాలేదు. ఆనాడు పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పూజ్య సుష్మా స్వరాజ్ గళమెత్తారు. బిజెపి కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు చేసిన త్యాగాల ఫలితంగానే ఈ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ ప్రజలు కన్న ఆ కలలను పూర్తిగా సాకారం చేసే బాధ్యత బిజెపి ప్రభుత్వానిదే. ఆ లక్ష్యాన్ని సాధించడానికి పార్టీ కార్యకర్తలందరూ మరింత పట్టుదలతో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాను. నేడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల రాజకీయాన్ని నడుపుతోంది. ప్రతి గ్రామ పంచాయతీ, ప్రతి బూత్ స్థాయికి వెళ్లి ఆ అబద్ధాలను ప్రజల ముందు బట్టబయలు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి వేర్వేరు విధానాలతో పనిచేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కేవలం కమీషన్లపైనే దృష్టి పెడుతోంది.

పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. ఆ బాధ్యతను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వర్తిస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కోట్లకు పైగా పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి అందించడం కేంద్ర ప్రభుత్వ గొప్ప విజయాల్లో ఒకటి. మహిళల గౌరవం, ఆత్మగౌరవం, ఆరోగ్యాన్ని కాపాడేందుకు మన ప్రభుత్వం దేశవ్యాప్తంగా 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించింది. మహిళల హక్కులు, గౌరవం, సాధికారతకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు కోట్ల "లఖ్‌పతి దీదీ"లను తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. భారత్ ఆత్మనిర్భర్‌గా ఎదగాలంటే దేశ జనాభాలో సగమైన మహిళలు కూడా సమాన శక్తితో ముందుకు రావాల్సిందే.

కాంగ్రెస్ నాయకులకు అధికారం అంటే ప్రజాసేవ కాదు, స్వప్రయోజనాలను నెరవేర్చుకునే సాధనం. వారి వైఫల్యాలు, ప్రజలకు చేసిన అన్యాయాలను ప్రజల ముందుకు తీసుకెళ్తాం. రానున్న రోజుల్లో "కాంగ్రెస్ రహిత తెలంగాణ"ను నిర్మించాలనే లక్ష్యంతో ప్రజలను ఏకం చేస్తాం. భారతీయ జనతా పార్టీకి ఒకే ఒక సిద్ధాంతం ఉంది.. దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడటమే ప్రధానం. దేశం ముందు, పార్టీ తర్వాత, వ్యక్తిగత ప్రయోజనం చివర అనే విలువలతోనే ప్రతి కార్యకర్త పనిచేస్తాడు.

### అప్పుడు ఆందోళన.. ఇప్పుడు విశ్వాసం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశానికి "2047 నాటికి వికసిత్ భారత్" అనే మహత్తర లక్ష్యాన్ని నిర్దేశించారు. ఏ



దేశమైనా ఒక గొప్ప కలతోనే అభివృద్ధి చెందుతుంది. అమెరికా "గ్రేట్ అమెరికన్ డ్రీమ్"తో ముందుకు సాగింది. చైనా కూడా గొప్ప దేశంగా ఎదగాలనే లక్ష్యంతో పనిచేసింది. అలాగే నేడు 140 కోట్ల మంది భారతీయులను "వికసిత్ భారత్ – 2047" అనే లక్ష్యం ఒక్కటే ఏకం చేసింది. చాలామంది "దేశంలో ఏమి మారింది?" అని ప్రశ్నిస్తుంటారు. వారికి నేను చెప్పేది ఒక్కటే. నేడు ప్రపంచవ్యాప్తంగా భారత త్రివర్ణ పతాకానికి ఉన్న గౌరవం ఎన్నో రెట్లు పెరిగింది. ఒకప్పుడు మన దేశ భూభాగంలోనే దేశ విద్రోహుల జెండాలు ఎగురవేసినా దిల్లీలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉండేది. 2011లో కాశ్మీర్‌లోని లాల్ చౌక్‌లో పాకిస్తాన్ జెండా ఎగిరిన రోజులను మనం మర్చిపోలేం. కానీ 2014 తర్వాత పరిస్థితి పూర్తిగా మారింది. నేడు లాల్ చౌక్‌లో రెపరెపలాడేది భారత త్రివర్ణ పతాకమే. ఇదే నూతన భారతానికి ప్రతీక. అయినప్పటికీ ఇంకా ఎన్నో లక్ష్యాలు సాధించాల్సి ఉంది. దేశ అంతర్గత భద్రతను మరింత బలోపేతం చేశాం. సరిహద్దుల రక్షణను మరింత శక్తివంతం చేశాం. దేశంపై దురుద్దేశాలతో చూసే శక్తులకు తగిన విధంగా గట్టి సమాధానం చెప్పే సామర్థ్యాన్ని భారతదేశం నేడు సంపాదించింది. ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రైక్స్ వంటి చర్యల ద్వారా ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశం ఇచ్చాం. భారతదేశ ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. భారత పౌరుడిపై ఎవరైనా దాడి చేస్తే దానికి తగిన ప్రతిస్పందన ఇవ్వడం భారత్‌కు తెలుసు.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బుజ్జగింపు రాజకీయాలనే ప్రోత్సహించింది. ఈ దేశ మట్టి, ఈ దేశ సంస్కృతి, ఈ దేశ ప్రయోజనాల పట్ల నిజమైన నిబద్ధతను ఆ పార్టీ ఎన్నడూ ప్రదర్శించలేకపోయింది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న పార్టీగా కాంగ్రెస్ చెప్పుకున్నప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పోరాట స్ఫూర్తిని నిలబెట్టుకోలేకపోయింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రయోజనాల విషయంలో ఎన్నో సార్లు రాజీ పడింది. అందుకే కాంగ్రెస్ పార్టీ రాజీ రాజకీయాలకు ప్రతీకగా నిలిస్తే, భారతీయ జనతా పార్టీ జాతీయవాదానికి ప్రతీకగా నిలిచింది. దేశ ప్రయోజనాలే మన రాజకీయాల కేంద్రబిందువు.

నేడు కొందరు "ఏం మారింది?" అని ప్రశ్నిస్తున్నారు. వారికి నేను చెప్పదలిచింది ఒక్కటే. 2014కు ముందు దేశం

నిరాశలో, అవినీతిలో కూరుకుపోయింది. యువత తమ భవిష్యత్తు, దేశ భవిష్యత్తుపై ఆందోళన చెందేది. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థ నాయకత్వంపై దేశ ప్రజలకు అపారమైన విశ్వాసం ఉంది. కరోనా వంటి మహా విపత్తు నుంచి దేశాన్ని విజయవంతంగా బయటకు తీసుకువచ్చే సామర్థ్యాన్ని ఆయన చూపించారు. దేశ భద్రతకు ఎలాంటి సవాలు ఎదురైనా ధైర్యంగా, దృఢంగా సమాధానం చెప్పగల నాయకత్వాన్ని దేశం నేడు చూస్తోంది.

## త్వరలో త్రిలింగ భూమిలో కమలం వైభవం

రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ముందుకు మనం ఒక గొప్ప లక్ష్యంతో, ఒక స్పష్టమైన దార్శనికతతో, ప్రజల్లో విశ్వాసాన్ని నింపే సంకల్పంతో వెళ్లాలి. ప్రతి కార్యకర్త సిద్ధాంతాల కోసం పోరాడటంతో పాటు, పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన సంపూర్ణ శక్తిని వినియోగించాలి. మనం సమాజ విశ్వాసాన్ని గెలుచుకోవాలి. సమాజం మనపై విశ్వాసం ఉంచితే, పార్టీ మరింత బలపడుతుంది. పార్టీ బలపడితే ప్రతి బూత్‌లో విజయం సాధించగలుగుతాం. ప్రతి బూత్‌ను గెలుచుకునే లక్ష్యాన్ని సాధించిన రోజే తెలంగాణలో బిజెపి విజయానికి బలమైన పునాది పడుతుంది. బూత్ స్థాయిలో మన కార్యకర్తలు నిర్మించిన బలమైన సంస్థాగత శక్తే తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని తీసుకొస్తుంది. అంగ, బంగ, కళింగ ప్రాంతాల నుంచి కమలం ఎలా విజయవంతంగా వికసించిందో, అదే విధంగా ఇప్పుడు త్రిలింగ భూమి అయిన తెలంగాణలో కూడా కమలం తన వైభవాన్ని చాటే సమయం ఆసన్నమైంది. అందుకే తెలంగాణలో కమలం వికసింపజేయాలనే అచంచల సంకల్పంతో మనమంతా ముందుకు సాగాలి. బిజెపి విజయయాత్రలో తెలంగాణను కూడా విజయగాథగా నిలపాలి.

తెలంగాణలో ప్రజాసమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజల కోసం వీధుల్లోకి వచ్చి పోరాడేందుకు సిద్ధం కావాలి. తెలంగాణలో మార్పు తీసుకురావాలంటే, తెలంగాణ ప్రజల గొంతుకగా నిలవాలంటే వారి సమస్యలతో మమేకం కావాలి. ప్రజల సమస్యలపై పూర్తి శక్తితో ఉద్యమించాలి. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై ఐక్యంగా, అంకితభావంతో పోరాటం చేస్తే 2028లో తెలంగాణలో విజయం భారతీయ జనతా పార్టీదేనన్న పూర్తి విశ్వాసం నాకు ఉంది. నేను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి పార్టీ ఇన్‌చార్జిగా పనిచేసిన సమయంలో అక్కడ కూడా కాంగ్రెస్ అరాచక, అవినీతి ప్రభుత్వం అధికారంలో ఉండేది. అప్పట్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో బలమైన నాయకుడని చాలామంది చెప్పేవారు. అయితే అవినీతి, అరాచక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల మద్దతుతో గద్దె దింపింది బిజెపి కార్యకర్తలే. వారి అంకితభావం, కఠోర శ్రమ ఫలితంగానే అక్కడ మళ్లీ బిజెపి ప్రభుత్వం ఏర్పడింది.

తెలంగాణలో మార్పు ఢిల్లీ నుంచి రాదు. తెలంగాణ ప్రజలతో కలిసి పోరాడితేనే మార్పు సాధ్యమవుతుంది. ప్రజలతో కలిసి నడుస్తూ, వారి ఆశయాలకు ప్రతినిధులుగా నిలబడితేనే తెలంగాణలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడుతుంది. జాతీయ నాయకత్వానికి బలం రాష్ట్ర నాయకత్వం నుంచి వస్తుంది. రాష్ట్ర నాయకత్వానికి బలం జిల్లా నాయకత్వం నుంచి లభిస్తుంది. జిల్లా నాయకత్వానికి మండల నాయకత్వం బలంగా నిలుస్తుంది. మండల నాయకత్వానికి అసలైన శక్తి బూత్ స్థాయి నాయకత్వమే. అందుకే బూత్ స్థాయి వరకు సంస్థను మరింత బలోపేతం చేయడం మన అందరి బాధ్యత. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ విజయగాథను రాయబోయేది మీ కృషి, మీ అంకితభావమే అనే నమ్మకం నాకు ఉంది. తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం మన రాజకీయ లక్ష్యం మాత్రమే కాదు. ఎన్నో సంవత్సరాలుగా కార్యకర్తల నిస్వార్థ త్యాగాలకు, పోరాటాలకు తగిన ఫలితం అందించడం మన బాధ్యత. ప్రజల కలలను సాకారం చేసే తెలంగాణను నిర్మించడమే మన సంకల్పం. అందుకే కార్యకర్తలంతా ప్రతి ఇంటికీ వెళ్లాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశానికి, తెలంగాణకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలి. అదే సమయంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజలకు స్పష్టంగా వివరించాలి.

**మన లక్ష్యం ఒక్కటే..వికసిత్ భారత్.**
**మన సంకల్పం ఒక్కటే.. వికసిత్ తెలంగాణ.**
**మన విశ్వాసం ఒక్కటే.. భారతీయ జనతా పార్టీ విజయం.**

ఈ విశ్వాసంతో, ఈ సంకల్పంతో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మనమంతా సిద్ధంగా ముందుకు సాగుదాం" అని అన్నారు.■

# కూల్చివేతలే కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తింపు

సాధారణంగా ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అభివృద్ధి కార్యక్రమాలతో పాలన ప్రారంభమవుతుందని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చివేతలతో పాలన ప్రారంభించిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు బ్యాంకు రుణాలు తీసుకుని కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయడం వల్ల వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేతలే ఈ ప్రభుత్వ పాలనకు గుర్తింపుగా నిలిచిపోతుందన్నారు. కూల్చివేతలతో ప్రారంభమైన ఈ ప్రభుత్వాన్ని ప్రజలే ప్రజాస్వామ్య పద్ధతిలో కూల్చివేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు. జూన్ 30న మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్కేసర్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి, ప్రతి అడుగులోనూ సహకరించిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇదే సహకారం, ఆశీర్వాదం రాబోయే రోజుల్లో కూడా కొనసాగాలని కోరుకుంటున్నానని రాష్ట్ర కార్యవర్గం సాక్షిగా స్పష్టం చేశారు.

రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎన్.రాంచందర్ రావు అధ్యక్షోపన్యాసం చేస్తూ.. "భారతీయ జనతా పార్టీ అనేది ఒక్క వ్యక్తి ఆధారంగా నడిచే పార్టీ కాదు; కార్యకర్తలే పార్టీకి వెన్నెముక. అందుకే మనమంతా "టీమ్ బిజెపి" భావనతో పనిచేస్తూ ప్రతి కార్యక్రమంలో, ప్రతి ఎన్నికలో విజయాన్ని లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలి. జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నితిన్ నబీన్ తెలంగాణలో మూడు రోజుల పాటు విస్తృతంగా పర్యటించి కార్యకర్తలను కలవడం, రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరై మార్గనిర్దేశం చేయడం తెలంగాణపై పార్టీ జాతీయ నాయకత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తోందో స్పష్టం చేస్తోంది. నితిన్ నబీన్ బిజెపి జాతీయ అధ్యక్షులైన తర్వాత అస్సాంలో మూడోసారి, పుదుచ్చేరిలో రెండోసారి, పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి పార్టీ విజయాలు నమోదు చేసినట్లే, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి విజయ పతాకాన్ని ఎగురవేస్తుందనే పూర్తి విశ్వాసం నాకు ఉంది. ఈ రోజు తెలంగాణలో బిజెపి ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కుటుంబ పాలన, అవినీతి, పరిపాలనా వైఫల్యాలతో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చాయి. యువత, విద్యార్థులు, రైతులు, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు సహా ఏ వర్గం కూడా ఈ ప్రభుత్వాల పాలనలో సంతృప్తిగా లేదు. మహిళలపై నేరాలు పెరుగుతున్నా ప్రభుత్వం సమర్థవంతంగా స్పందించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు పారదర్శకంగా నేరుగా ప్రజలకు చేరుతున్నాయి. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందడం లేదు. అవినీతి, కమీషన్లు, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ సర్కారు పని చేస్తోంది. గాంధీ సరోవర్ వంటి భారీ ప్రాజెక్టులను ప్రకటించి లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజలను నిర్వాసితులను చేయడం సరైన విధానం కాదు.

గత పన్నెండు సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అవినీతిరహిత, పారదర్శక పరిపాలన కొనసాగుతోంది. రాజకీయాలకు అతీతంగా అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ దేశ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కూడా కేంద్ర ప్రభుత్వం గత పన్నెండు సంవత్సరాల్లో లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు, నిధులు మంజూరు చేసింది. ఎయిమ్స్, కోచ్ ఫ్యాక్టరీ, సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, జాతీయ రహదారులు వంటి అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే సాధ్యమయ్యాయి. అయినప్పటికీ కేంద్రం తెలంగాణకు సహకరించడం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ


ఎక్కువగా పని చేయడం, తక్కువగా తినడం, మితంగా మాట్లాడ్డం మంచివారి లక్షణాలు: జగన్నాథ పండితుడు

పట్టించే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులను కూడా కేంద్ర ప్రభుత్వంపైన, కేంద్ర మంత్రులపైన, బిజెపి ఎంపీలపైన నెట్టివేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అలవాటుగా మారింది. మెట్రో విస్తరణ, ఎంఎంటీఎస్ వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకుండా కేంద్రాన్ని విమర్శించడం ప్రజలు గమనిస్తున్నారు. కేవలం ప్రకటనలు, ఆరోపణలతో పాలన సాగదని, ప్రజలకు ఫలితాలు అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తున్నాను. అలాగే బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ప్రజలను మోసం చేసే రాజకీయాల్లో ఒకే తాటిపై నడుస్తున్నాయి. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణ అభివృద్ధిని వెనక్కి నెట్టాయి. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై, హిందువులపై దాడులు జరిగినప్పుడు ఈ పార్టీలు మౌనంగా ఉండగా, వాటిని ఖండించి ప్రజల తరఫున గళమెత్తింది బిజెపి మాత్రమే. జిల్లాల్లో అనేక దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం జరిగిన ఘటనలు ఇందుకు నిదర్శనం.

తెలంగాణ ప్రజలు బిజెపికి అవకాశం ఇస్తే, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ తెలంగాణగా తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాను. రాబోయే రెండేళ్లలో కీలక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడుతూ, ప్రజల్లో మమేకమై పనిచేయాలి. మనలో మనం విభేదించకుండా "టీమ్ బిజెపి"గా ఐక్యంగా ముందుకు సాగి, ప్రజలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమించాలి. ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మనకు కొత్త ఉత్సాహాన్ని, కొత్త దిశానిర్దేశాన్ని అందించే సమావేశం అవుతుందని నమ్ముతున్నాను." అని అన్నారు.■

## విజయవంతంగా
# రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ఎన్. రాచందర్ రావు తెలంగాణ అధ్యక్షుడయ్యాక ఆయన అధ్యక్షతన తొలిసారి నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవంతమైంది. ఈ సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. సమావేశం ముందు నితిన్ నబీన్ పార్టీ జెండాను ఎగరేశారు. ఎన్. రాంచందర్ రావు అధ్యక్షోపన్యాసం చేశారు. నితిన్ నబీన్ మార్గదర్శనం చేయడం శ్రేణులకు నూతనోత్సాహాన్ని ఇచ్చింది. రాష్ట్రకార్యవర్గం పలు తీర్మానాలను ఆమోదించింది. బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ రాజకీయ తీర్మాన్ని ప్రవేశపెట్టగా, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేశ్ కుండే మద్దతు తెలిపారు. బిజెపి శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యవసాయ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డి.కె. అరుణ, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేశ్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మినర్సయ్య మద్దతు తెలిపారు. 12 ఏళ్ల మోదీ పాలనపై అభినందన తీర్మానాన్ని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రవేశపెట్టగా, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మద్దతు పలికారు. ఇటీవల మృతి చెందిన బిజెపి నాయకులకు సంతాపం ప్రకటించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)పై విస్తృతంగా చర్చించారు. సంస్థాగత విషయాలపై రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ చర్చించారు. రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్ రాష్ట్ర సమస్యలపై ఆందోళనలు అన్న అంశంపై ప్రసంగించారు. సమారోప్ లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ దిశానిర్దేశం చేశారు. వేదికను, సమావేశ ప్రాంగణాన్ని అందంగా ముస్తాబు చేశారు. కాషాయ జెండాలతో అలంకరించారు. బిజెపి మేడ్చల్ మల్కాజ్‌గిరి రూరల్ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి చక్కని ఆతిథ్యం ఇచ్చింది.■

**గమనిక: రాష్ట్ర కార్యవర్గం ఆమోదించిన తీర్మానాలు వచ్చే సంచికలో (25 జూలై 2026) ప్రచురితమవుతాయి.**



## నితిన్ నబీన్ పర్యటన

# తెలంగాణ బిజెపికి నూతన దిశ

● కిశోర్

రాజకీయ పార్టీల్లో జాతీయ నాయకుల పర్యటనలు సాధారణమే. అయితే కొన్ని పర్యటనలు కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, పార్టీ భవిష్యత్తు కార్యాచరణకు దిశానిర్దేశం చేసే మైలురాళ్లుగా నిలుస్తాయి. జూన్ 28 నుంచి 30 వరకు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణలో నిర్వహించిన మూడు రోజుల పర్యటన కూడా ఆ కోవ లోనిదే! ఈ మూడు రోజుల వ్యవధిలో జరిగిన సమావేశాలు, సమ్మేళనాలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులతో చర్చలు, సంస్థాగత సమీక్షలు——ఇవన్నీ కలిపి చూస్తే తెలంగాణలో బిజెపిని అధికారానికి సిద్ధం చేయాలన్న లక్ష్యం స్పష్టంగా కనిపించింది.

రాజకీయాల్లో గెలుపు కేవలం ఎన్నికల సమయంలో చేసే ప్రచారంతో సాధ్యం కాదు. బూత్ స్థాయి నుంచి బలమైన సంస్థాగత నిర్మాణం, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు, ప్రజలతో నిరంతర సంబంధాలు, ప్రజా సమస్యలపై పోరాటం—— ఇవే విజయానికి పునాదులు. ఈ అంశాలపైనే నితిన్ నబీన్ ప్రత్యేకంగా దృష్టి సారించడం విశేషం. ప్రతి కార్యకర్తే పార్టీకి బలం అనే సందేశాన్ని ఆయన సూటిగా తీసుకెళ్లారు. రాష్ట్ర నాయకత్వానికి పూర్తి మద్దతు తెలుపుతూ, అందరూ కలిసికట్టుగా పని చేయాలంటూ ఆయన ఇచ్చిన మార్గదర్శనం పార్టీ శ్రేణుల్లో సానుకూల వాతావరణాన్ని సృష్టించింది.

బిజెపి కార్యకర్తల పార్టీ. బిజెపి విస్తరణకు కార్యకర్తలే పునాది. నాయకత్వం వారి మధ్యకు వెళ్లి, వారి అభిప్రాయాలను తెలుసుకుని, భవిష్యత్తు లక్ష్యాలను పంచుకున్నప్పుడు పార్టీలో కొత్త ఉత్సాహం ఏర్పడుతుంది. నితిన్ నబీన్ తెలంగాణ పర్యటనలో అదే వాతావరణం కనిపించింది. తాను జాతీయ అధ్యక్షుడు అన్న భావన నితిన్ నబీన్ ఎక్కడా ప్రదర్శించలేదు, తానొక సామాన్య కార్యకర్తే అన్నట్టు ప్రజలతో మమేకమయ్యారు. పార్టీ కార్యక్రమాలతో పాటు యువత, విద్యార్థులు, గిరిజనులు, ఇతర సామాజిక వర్గాలతోనూ కలిసిపోయారు. రాష్ట్ర కార్యాలయ సిబ్బందితోనూ చేతిలో చేయి వేస్తూ అప్యాయంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వాస్తవాలతో ప్రజల ముందుంచాలని స్పష్టమైన సందేశం ఇచ్చారు.

తెలంగాణలో బిజెపి బూత్ స్థాయి నుంచి క్రమంగా పట్టు పెంచుకుంటూ వస్తోంది. ఎన్నికల్లో పెరుగుతోన్న ఓటు శాతం, ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, కేంద్ర ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం వంటి అంశాలు పార్టీకి అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. అలాంటి సమయంలో జాతీయ అధ్యక్షుడి ఈ పర్యటన రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపింది, నాయకత్వానికి అవసరమైన ఆత్మవిశ్వాసం అందించింది. నితిన్ నబీన్ మార్గనిర్దేశంతో రాష్ట్రంలో బిజెపి మరింత ప్రభావవంతమైన శక్తిగా ఎదగడమే కాదు, రానున్న రోజుల్లో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరడమూ పక్కా అని చెప్పవచ్చు.■

# బిజెపి కార్యాలయాలు ప్రజలకు అండగా నిలిచే 'సేవా కేంద్రాలు'

రాజకీయాలు అధికారం కోసం కావు సేవ కోసం.. భోగం కోసం కావు త్యాగం కోసం.. ఐశ్వర్యం కోసం కావు తపస్సు కోసం.. అనే సేవా సంకల్పంతో ప్రతి కార్యకర్త తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం సరికొత్త పోరాటానికి సిద్ధం కావాలని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. 3 రోజుల తెలంగాణ పర్యటనలో భాగంగా జూన్ 28న ఒకేరోజు రికార్డు స్థాయిలో 9 జిల్లా బిజెపి నూతన కార్యాలయాలను ప్రారంభించారు. గండిగూడలో జరిగిన రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన అక్కడి నుంచే ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్ధిపేట, మెదక్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి జిల్లా కార్యాలయాలు పార్టీ సిద్ధాంతాలను ప్రతిబింబించే 'సంకల్ప కేంద్రాలు', ప్రజలకు అండగా నిలిచే 'సేవా కేంద్రాల'ని స్పష్టం చేశారు. "నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్" అనే నినాదంతో పనిచేసే బిజెపి కార్యకర్తలకు ఈ కార్యాలయాలు స్ఫూర్తి కేంద్రాలుగా నిలుస్తాయని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ ఆవిర్భవించి ఇన్నేళ్లయినా అమరవీరులు కలలుగన్న స్వప్నం ఇంకా పూర్తిగా నెరవేరలేదని, ఆ ఆశయాలను సాకారం చేయాల్సిన బాధ్యత బిజెపిపై ఉందన్నారు. కొందరు బిజెపిని బయటి పార్టీ అని విమర్శిస్తుంటారని మండిపడుతూ.. 1984లో దేశవ్యాప్తంగా పార్టీకి కేవలం ఇద్దరే ఎంపీలు ఉంటే, అందులో ఒకరు తెలంగాణ గడ్డ నుంచే గెలిచారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు ఎన్నో కష్టాలు, పోలీస్ లాఠీ దెబ్బలు, పోరాటాలు, ప్రాణత్యాగాలతో తెలంగాణ నేలపై కమల వనాన్ని పూయించిన సీనియర్ కార్యకర్తలందరికీ ఆయన హృదయపూర్వకంగా శిరస్సు వంచి ప్రణామాలు సమర్పించారు. కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీల అవకాశవాద రాజకీయాలపై నితిన్ నబీన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని కేవలం అధికారాన్ని అనుభవించే సాధనంగా మార్చుకున్న పాలకులను గద్దె దించే శక్తి బిజెపి కార్యకర్తలకు మాత్రమే ఉందన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి కార్యకర్తలు పోరాడితే, ఆ పోరాట ఫలాన్ని కాంగ్రెస్ మోసపూరితంగా పొందిందని విమర్శించారు. దేశ ప్రయోజనాల కంటే రాజకీయ స్వార్థానికే ప్రాధాన్యత ఇచ్చే చరిత్ర కాంగ్రెస్‌దని, పాలనలో ఘోరంగా విఫలమైన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా పోరాటాల ద్వారా గద్దె దించేందుకు కార్యకర్తలు గ్రామ గ్రామాన, వీధి వీధినా కదలాలని పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో హింసలు, అరాచకాలను ఎదుర్కొని, పోరాటాలతో అక్కడ కమలం ఎలా వికసించిందో, తెలంగాణలో కూడా అదే చరిత్ర పునరావృతం కాబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా, అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలనే సంకల్పంలో తెలంగాణ కూడా భాగస్వామ్యం కావాలని, కేంద్ర నిధులతో తెలంగాణ అభివృద్ధికి మోదీ కట్టుబడి ఉన్నారనీ, అలాగే రాష్ట్రంలో కూడా 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పడితేనే సంపూర్ణ ప్రగతి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు బిజెపి కార్యకర్తలకు ఒక కొత్త పోరాటానికి నాంది అని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ శక్తి సామర్థ్యాలతో పోరాడి మున్సిపల్ ఎన్నికల్లో కమలాన్ని వికసింపజేయాలని పిలుపునిచ్చారు. 1980లో స్థాపించిన బిజెపి నేడు దేశంలోని 22 రాష్ట్రాలలో అధికారంలో ఉంటూ నిరంతరం ఎదుగుతోందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని నితిన్ నబీన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్, రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్ పాటిల్, శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి తమిళనాడు–కర్ణాటక రాష్ట్రాల కో–ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.■



# భాగ్యనగర భవిష్యత్తు మార్చేందుకు మరింత బలంగా ప్రజల్లోకి వెళ్దాం!

భాగ్యనగరాన్ని సరైన దిశలో నడిపించగలిగేది, ప్రజల ఆశలను నెరవేర్చగలిగేది బిజెపి మాత్రమే అని పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. అభివృద్ధి రాజకీయాలా? లేక కుటుంబ రాజకీయాలు, అవినీతి రాజకీయాలా? అనే నిర్ణయం ఇప్పుడు ప్రజల చేతిలో ఉందన్నారు. భాగ్యనగర భవిష్యత్తును మార్చాలంటే మనం ప్రజల మధ్యకు మరింత బలంగా వెళ్లాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి యువకుడు, ప్రతి మహిళ, ప్రతి వ్యాపారి, ప్రతి లబ్ధిదారుని కలిసి వారి ఆశీర్వాదం కోరుదామన్నారు. జూన్ 28న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు పెద్దఎత్తున ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ ప్రసంగిస్తూ.. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ శక్తిని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. బిజెపి కార్యకర్తలు సంపూర్ణ శక్తితో, అంకితభావంతో పని చేసి భాగ్యనగర భవిష్యత్తును మార్చబోతున్నారన్నారు. భాగ్యనగర ప్రజలు కూడా బిజెపితో కలిసి అభివృద్ధి దిశగా ముందుకు నడవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. "నేను భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడినైనా, నా అసలు బలం కార్యకలే. భారతీయ జనతా పార్టీకి నిజమైన శక్తి కార్యకర్తలే. పార్టీకి ఉత్సాహం, బలం అందించేది కార్యకర్తలే." అని స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం సుపరిపాలన, సేవతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అధికారం అనేది ప్రజలను పాలించడానికి కాదని, సేవ చేయడానికి ఒక సాధనం మాత్రమే అని మోదీ చూపించారన్నారు.

"తెలంగాణతో బిజెపి అనుబంధం కేవలం రాజకీయ బంధం కాదని, అది పోరాటం, విశ్వాసం, గౌరవంతో ముడిపడి ఉందన్నారు. తెలంగాణలో బిజెపి నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్‌లో సుష్మా స్వరాజ్ బలంగా గళం వినిపించారని గుర్తు చేశారు. రాజకీయ లాభనష్టాలు చూడకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని మాత్రమే ఆమె ఆలోచించారని తెలిపారు. తెలంగాణ ప్రజలు ప్రేమతో "చిన్నమ్మ" అని పిలిచే సుష్మా స్వరాజ్ కృషిని ఈ సందర్భంగా స్మరించుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలు చేసిన త్యాగాలు ఎంతో గొప్పవి. ఆ పోరాటంలో బిజెపి కార్యకర్తల పాత్ర కూడా ఎంతో కీలకం. తెలంగాణ ప్రజల కలలను పూర్తిగా సాకారం చేయగలిగేది నరేంద్ర మోదీ నాయకత్వంలోని బిజెపి మాత్రమే. గత బీఆర్ఎస్ ప్రభుత్వ

అవినీతిని మొదటి నుంచి చివరి వరకు ఎదిరించి పోరాడింది భారతీయ జనతా పార్టీయే. ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. కానీ కాంగ్రెస్ తన పాత రాజకీయ సంస్కృతినే కొనసాగిస్తోంది. కాంగ్రెస్ కేవలం అధికారంలోకి రావడానికి మాత్రమే హామీలు ఇస్తుందని, అమలు కోసం కాదన్నారు." అని అన్నారు. ఎన్నికల్లో గెలవాలంటే విజయ సంకల్పంతో ముందుకు సాగాలంటూ.. "ప్రతి బూత్ అధ్యక్షుడు, ప్రతి కార్యకర్త మూడు ముఖ్యమైన సంకల్పాలు చేయాలి. మొదటి సంకల్పం – ప్రతి ఇంటికి వెళ్లాలి. ప్రతి కుటుంబం దగ్గరకు బిజెపి కార్యకర్త చేరుకోవాలి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పార్టీ విధానాలను ప్రజలకు వివరించాలి. రెండో సంకల్పం – ప్రతి ఓటరును సంప్రదించాలి. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలి. మూడో సంకల్పం – కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులందరికీ కలవాలి. వారి సమస్యలను తెలుసుకోవాలి. సమాజంలోని ప్రతి వర్గంతో అనుబంధం పెంచుకోవాలి. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలి." అని అన్నారు.

"తెలంగాణలో ఎన్నో సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అవినీతిలో మునిగిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి ప్రతీకగా మారింది. గత బీఆర్ఎస్ సర్కారు పేద ప్రజల కష్టార్జిత ధనాన్ని దోచుకునేందుకు కాళేశ్వరాన్ని ఏటీఎంలా వాడుకుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ అవినీతిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోంది. తెలంగాణ ప్రజలకు న్యాయం జరిగే వరకు, అవినీతికి పాల్పడిన దోషులను శిక్షించే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం ఆపదు." అని అన్నారు. ప్రజల మద్దతుతో బిజెపి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందన్నారు. తెలంగాణ ప్రజల కల ఇంకా పూర్తికాలేదని, ప్రజలు ఆశించిన మార్పు ఇంకా రాలేదన్నారు. అవినీతి, కుటుంబ పాలన చేస్తున్న రాజకీయ పార్టీలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. "తెలంగాణను అవినీతి, కుటుంబ రాజకీయాల బంధనాల నుంచి విముక్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిదీ. ప్రతి బూత్‌లో కమలం వికసించేలా పనిచేద్దాం. 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అరాచక పాలన నుంచి బయటపడింది. ఇప్పుడు అదే మార్పు తెలంగాణలో కూడా రావాల్సిన సమయం వచ్చింది." అని నితిన్ నబీన్ స్పష్టం చేశారు.

### హైదరాబాద్ మాత్రం బిజెపి అడ్డానే

ఈ సమావేశంలో ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ.. "బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ కలిసి వచ్చినా, హైదరాబాద్ మాత్రం బిజెపి అడ్డానే. ఈ మూడు కార్పొరేషన్లలో కూడా కమలం వికసించడం ఖాయం. ఎందుకంటే ప్రజలు మార్పును కోరుకుంటున్నారు, ప్రత్యామ్నాయంగా బిజెపి వైపే చూస్తున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఒక రోజు వాన పడితేనే హైదరాబాద్ సగం మునిగిపోయే పరిస్థితి ఉండేది. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో చిన్న వాన పడినా రోడ్లు జలమయం అవుతున్నాయి. వాహనాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. కరెంట్ షాక్‌లతో ప్రాణాలు కోల్పోతున్నారు. నగరం మొత్తం నదీ ప్రవాహంలా మారిపోతోంది. హైదరాబాద్‌ను బాగుచేయాలన్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదు. కేవలం నగర భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి తమ ఖజానాలు నింపుకోవడమే లక్ష్యంగా కనిపిస్తోంది. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ అడ్డాలుగా మార్చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రం మజ్లిస్‌తో చేతులు కలిపి అధికారం కోసం తహతహలాడుతున్నాయి. వారికి ప్రజాసేవ కంటే అధికారం ముఖ్యం. కానీ బిజెపికి దేశమే ప్రథమం, దేశసేవే పరమావధి. మజ్లిస్ పార్టీ రోహింగ్యాలు, అక్రమంగా చొరబడిన బంగ్లాదేశీయుల దొంగ ఓట్లతో హైదరాబాద్‌ను కైవసం చేసుకోవాలని కుట్ర చేస్తోంది. ఆ పన్నాగాన్ని మనం అడ్డుకోవాలి. హైదరాబాద్‌లో రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల అక్రమ ఓట్లు నమోదు కాకుండా అప్రమత్తంగా ఉండాలి. ప్రతి బూత్ అధ్యక్షుడు, ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి బిజెపి సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలని కోరుతున్నాను. ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు బిజెపిపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ప్రజల్లో అబద్ధాలు నాటే ప్రయత్నం చేస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ వల్లే బిజెపి గెలిచిందని దుష్ప్రచారం చేస్తున్నారు. బెంగాల్‌లో బిజెపికి ప్రజల మద్దతు పెరిగింది కాబట్టే విజయం సాధించింది. అలాగే రేపు హైదరాబాద్‌లో, తెలంగాణలో కూడా ప్రజల మద్దతుతో బిజెపి గెలుపు ఖాయం." అని అన్నారు. ■



# మోదీ పాలనలో గిరిజనులకు గౌరవం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గిరిజన సమాజానికి గౌరవం తీసుకురావడానికి, వారి జీవన విలువలను కాపాడడానికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తున్నారని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో గిరిజన సమాజానికి గౌరవం, హక్కులు, అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. గౌరవం లభిస్తే అవకాశాలు, వనరులు కూడా వస్తాయని, గౌరవం పొందే నాయకులు ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు వస్తారని అన్నారు. 3 రోజుల తెలంగాణ పర్యటనలో భాగంగా నితిన్ నబీన్ జూన్ 29న హనుమకొండలో గిరిజన నాయకులతో సమావేశమయ్యారు. ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నేనావత్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన 'వికసిత్ తెలంగాణ కోసం గిరిజన నాయకుల సమావేశం'లో నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ మహారాజ్, మేడారం సమ్మక్క సారక్క, భగవాన్ బిర్సా ముండే, కొమురం భీం, రాంజీ గోండ్ తదితర గిరిజన మహనీయులను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. "దేశ చరిత్రలో తొలిసారిగా ఒక ఆదివాసీ మహిళ అయిన ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిగా ఎన్నుకోవడం ద్వారా గిరిజన సమాజానికి అత్యున్నత గౌరవాన్ని ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 15ను "జనజాతి గౌరవ దివస్"గా ప్రకటించి, బిర్సా ముండా జయంతితో అనుసంధానించడం ద్వారా గిరిజన సమాజానికి, వారి పోరాట చరిత్రకు దేశవ్యాప్తంగా గౌరవం తీసుకువచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత గిరిజన సమాజానికి, వారి మహనీయులకు గౌరవం ఇవ్వడమే కాకుండా, వారి విశ్వాసాన్ని కూడా సంపాదించిన నాయకుడు ఎవరైనా ఉంటే, ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీనే.

ఇంతకుముందు గిరిజన సమాజ అభివృద్ధి కోసం కేంద్ర బడ్జెట్ కేవలం రూ.4-5 వేల కోట్ల పరిధిలోనే ఉండేది. ఆ పరిమిత బడ్జెట్‌తోనే గిరిజన సంక్షేమం గురించి మాట్లాడేవారు. కానీ ఇప్పుడు నరేంద్ర మోదీ నాయకత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గిరిజన సంక్షేమం కోసం దాదాపు రూ.15 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ఇది కేవలం కాగితాలపై ఉన్న ప్రణాళిక మాత్రమే కాదు. సంఖ్యలతో పరిమితమైన పథకం కూడా కాదు. ప్రతి పథకానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, అమలుపై ప్రధానమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. 2023లో జనజాతి గౌరవ్ దివస్ సందర్భంగా సుమారు రూ.24 వేల కోట్లతో 'పీఎం జన్మన్' పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా




18 రాష్ట్రాల్లో గుర్తించిన 75 పీవీటీజీ తెగలకు చెందిన సుమారు 5,500 గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. ఆ గ్రామాల్లో పక్కా ఇళ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, పోషకాహారం, రహదారులు, టెలికమ్యూనికేషన్ వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలను కల్పించి, గిరిజనులు తమ గ్రామాలు, అడవులు, మూలాలను విడిచి వెళ్లాల్సిన అవసరం లేకుండా అభివృద్ధిని వారి వద్దకే తీసుకెళ్లాలనే సంకల్పంతో నరేంద్ర మోదీ పని చేస్తున్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గిరిజన ప్రాంతాల్లో నక్సలిజం ఒక పెద్ద సమస్యగా కొనసాగింది. దురదృష్టవశాత్తు అప్పటి రాజకీయ నాయకులు దీనిని ఓటు బ్యాంకు రాజకీయాల కోణంలో మాత్రమే చూశారు. నక్సలిజం మూలాలను నిర్మూలించడానికి నిజమైన ప్రయత్నాలు జరగలేదు. కానీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలన్న దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఎందుకంటే అడవులపై హక్కు నక్సలైట్లది కాదు.. అక్కడ నివసించే గిరిజన సోదర సోదరీమణులది. అక్కడ అభివృద్ధి జరగాల్సింది వారి కోసమే. అందుకే నక్సలిజంపై భారీ స్థాయిలో ఆపరేషన్లు చేపట్టాం. దాని ఫలితంగా బస్తర్‌కు ఆనుకుని ఉన్న తెలంగాణ ప్రాంతం కూడా క్రమంగా నక్సలిజం నుంచి విముక్తి పొందుతోంది. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, జార్ఖండ్ రాష్ట్రాల మధ్య సమన్వయంతో ఈ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ రోజు బస్తర్ ప్రాంతానికి వెళితే గిరిజన ప్రాంతాల్లో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. అబుజ్‌మాడ్ అనే అడవి ప్రాంతంలో స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత కూడా భూ సర్వే జరగలేదు. దీనికి కారణం అప్పటి ప్రభుత్వాలు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే చిత్తశుద్ధి చూపకపోవడమే. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. బస్తర్‌లో కేవలం నక్సలిజం నిర్మూలన మాత్రమే కాదు, మొత్తం ప్రాంత పునరావాసం, సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయి. ప్రతి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇళ్లు, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది.

హైదరాబాద్‌లో గిరిజన మ్యూజియం నిర్మించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. హైదరాబాద్‌లో మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం 10 మ్యూజియంల నిర్మాణం జరుగుతోంది. ఈ మ్యూజియంలు గిరిజన సమాజ చరిత్రను, వారి త్యాగాలను, పోరాట గాథలను భవిష్యత్ తరాలకు అందించే కేంద్రాలుగా నిలుస్తాయి. నీరు–అడవి–భూమి పరిరక్షణలో, దేశ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడడంలో గిరిజనుల పాత్రపై ప్రతి భారతీయుడు గర్వపడేలా చేస్తాయి.

దేశవ్యాప్తంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు. వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించింది. తెలంగాణలో కూడా ఏకలవ్య పాఠశాలలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. దేశవ్యాప్తంగా 728 ఏకలవ్య మోడల్ పాఠశాలలు నడుస్తున్నాయి. వీటి కోసం సుమారు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తూ గిరిజన బాలబాలికలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బంజారా విరాసత్, నగారా సంగ్రహాలయం వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి అమూల్యమైన కానుకలను అందించారు. మా ప్రభుత్వం ఒకవైపు కృత్రిమ మేధస్సు (AI), ఆధునిక సాంకేతికత, తయారీ రంగం, సెమీకండక్టర్ పరిశ్రమలు వంటి భవిష్యత్ రంగాలను అభివృద్ధి చేస్తూనే, మరోవైపు భారత సాంస్కృతిక వారసత్వాన్ని కూడా అదే స్థాయిలో సంరక్షిస్తోంది. అందుకే కాశీ విశ్వనాథ్, అయోధ్యలో రామ మందిరం, సోమనాథ్ దేవాలయం, అలాగే బిర్సా ముండా జన్మస్థలం వంటి చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను అభివృద్ధి చేస్తోంది. నరేంద్ర మోదీ భారతీయ సాంస్కృతిక విలువలను, ప్రజాస్వామ్య మూల్యాలను కాపాడుతూ దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు. 2028లో మీ ఆశీర్వాదం,

గిరిజన సమాజ పెద్దల ఆశీర్వాదం మాకు లభిస్తే, "వికసిత్ తెలంగాణతో పాటు 2047 నాటికి "వికసిత్ భారత్" నిర్మాణం స్వప్నాన్ని కూడా తప్పకుండా సాకారం చేస్తాం.

కేసీఆర్ వల్లే రిజర్వేషన్లు జాప్యం

తెలంగాణలో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని ఎన్. రాంచందర్ రావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ అదే బిల్లులో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అంశాన్ని కూడా చేర్చడంతో ఆ బిల్లు న్యాయపరమైన సమస్యల్లో చిక్కుకుందన్నారు. ఫలితంగా గిరిజనులకు అందాల్సిన 10 శాతం రిజర్వేషన్ అమలు ఆలస్యమైందన్నారు. దీని వల్ల గిరిజన విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నష్టపోయారని తెలిపారు. ఈ సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడుతూ.. "బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో తొలిసారిగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్‌ను కూడా బిజెపి ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. గిరిజన సంక్షేమం పట్ల బిజెపి నిబద్ధతకు ఇవి స్పష్టమైన ఉదాహరణలు. ఈ రోజు దేశవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు బిజెపి నుంచే ఉన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చేసిన తొలి పర్యటన నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గిరిజన గ్రామాలకే. అక్కడి ప్రజలతో ప్రత్యక్షంగా




మాట్లాడాను. ఈ రోజుకీ అక్కడ చాలా మంది కనీస జీవన సౌకర్యాలు లేకుండా జీవిస్తున్నారు. సరైన దుస్తులు కూడా లేని పరిస్థితులు ఉన్నాయి. సెల్‌ఫోన్ టవర్లు లేవు, రహదారులు లేవు. అక్కడికి చేరుకోవడమే చాలా కష్టసాధ్యం. అలాంటి అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా గిరిజనులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చారు. చెంచు గిరిజన కుటుంబాలకు మెరుగైన నివాస సౌకర్యాలు కల్పించారు. అదేవిధంగా గిరిజన సహకార సంఘాల ద్వారా వారి అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు." అని అన్నారు.

ఈ సమావేశంలో బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.■



జూన్ 28న భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని పీవీ జ్ఞానభూమి (పీవీ ఘాట్) వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, చిత్రంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ తదితరులు



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రాంచందర్ రావు బాధ్యతలు చేపట్టి సంవత్సరం అవుతున్న నేపథ్యంలో జూలై 4న గత ఏడాది కాలంలో నిర్వహించిన ముఖ్య కార్యక్రమాలతో రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేసిన మహారాష్ట్ర మంత్రి ఆశిష్ సెలార్, చిత్రంలో రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్, ఎంపీలు రఘునందర్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎన్. గౌతం రావు, తూళ్ల వీరేందర్ గౌడ్

# కమలం వికాసంతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యం



"కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజల ముందు ఎండగట్టాలి" అని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. యువత, రైతులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు బిజెపి కట్టుబడి ఉందని, ఈ వర్గాల అభివృద్ధి ద్వారానే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. జూన్ 29న వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించిన బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోరాటాలకు, ఆత్మగౌరవానికి, త్యాగాలకు ప్రతీకగా వరంగల్ గడ్డ అని అభివర్ణించారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ.. "2028లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలి. జాతీయవాద భావజాలంతో, భారతీయ సంస్కృతి విలువలను ఆధారంగా చేసుకుని తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశను ఇవ్వాలన్నది బిజెపి సంకల్పం. ప్రతి బూత్‌లో కమలం వికసించాలి, ప్రతి బూత్‌లో బిజెపి విజయం సాధించాలి. అప్పుడే మన సంకల్పం సాకారం అవుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలి. సమాజంలోని ప్రతి వర్గాన్ని బిజెపితో అనుసంధానం చేయాలి. ప్రతి వర్గం ఆశలు, ఆకాంక్షలకు బిజెపి వేదిక కావాలి.

కొంతమంది నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లో కనిపిస్తారు. అలాంటి వారిని "పార్ట్‌టైమ్ పొలిటీషియన్స్" అంటాను. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పార్ట్‌టైమ్ రాజకీయ నాయకుడు. కానీ బిజెపి కార్యకర్త మాత్రం ఎల్లప్పుడూ ఫుల్‌టైమ్ ప్రజాసేవకుడే. 2023లో తెలంగాణలో ప్రభుత్వం మారింది. ఎన్నో హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఈ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై కాకుండా, తమ పార్టీ ప్రయోజనాలు, నాయకుల రాజకీయాలపైనే ఎక్కువ దృష్టి పెడుతోంది. అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజాధనాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించింది. ఆ ప్రభుత్వ అవినీతి, వైఫల్యాలకు వ్యతిరేకంగా బిజెపి కార్యకర్తలు నిరంతరం పోరాటం చేశారు. ఇప్పుడు తెలంగాణలో నిజమైన ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీ మాత్రమే. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల శక్తి, సంకల్పం, నాయకత్వం

బిజెపికే ఉంది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు దేశంలో సామాన్య ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకొచ్చాయి. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా కోట్లాది పేద కుటుంబాలకు ఉచిత ధాన్యం అందిస్తూ ఆహార భద్రత కల్పిస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తూ ఆరోగ్య భద్రతను కల్పిస్తున్నాం. పీఎం స్వనిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించి వారి జీవనోపాధిని బలోపేతం చేస్తున్నాం. ప్రధానమంత్రి జనధన్ యోజన ద్వారా కోట్లాది మందికి బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యే విధంగా పారదర్శక వ్యవస్థను తీసుకువచ్చాం. మహిళల గౌరవం, భద్రత కోసం దేశవ్యాప్తంగా కోట్లాది మరుగుదొడ్లు నిర్మించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచాం. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ లక్ష్యం.

పేదలు, రైతులు, మహిళలు, యువత సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి పనిచేస్తోంది. “సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్” అనే సిద్ధాంతంతో సమగ్ర అభివృద్ధి దిశగా దేశం ముందుకు సాగుతోంది. ఒకప్పుడు ఈ దేశం కరోనా మహమ్మారి అనే సంక్షోభాన్ని ఎదుర్కొంది. ప్రపంచమంతా స్తంభించిపోయిన ఆ సమయంలో, “భారత్ ఈ విపత్తు నుంచి ఎలా బయటపడుతుంది?” అనే ప్రశ్న ప్రపంచవ్యాప్తంగా వినిపించింది. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో ఆ సంక్షోభాన్ని భారతదేశం విజయవంతంగా ఎదుర్కొని ముందుకు సాగింది. కరోనా ఆపత్కాలంలో దేశ ప్రజలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ అందించిన నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆ వ్యాక్సిన్ విదేశాల్లో కాదు.. మన భారతదేశంలోనే తయారైంది. అదే ఆత్మనిర్భర్ భారత్‌కు గొప్ప నిదర్శనం. దాదాపు 220 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులు అందిస్తూ, భారతదేశ ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటమే కాకుండా ప్రపంచ ఆరోగ్య రక్షణలో కూడా భారత్ కీలక పాత్ర పోషించింది.

2014కు ముందు దేశ భద్రతపై ప్రజల్లో తీవ్రమైన ఆందోళన ఉండేది. దేశంలోని ఏ ప్రాంతంలో ఎప్పుడు ఉగ్రవాద దాడి జరుగుతుందో, ఎప్పుడు ఉగ్రవాదులు సరిహద్దులు దాటి దేశంలోకి చొరబడి దాడి చేసి వెళ్లిపోతారో తెలియని పరిస్థితి ఉండేది. కానీ గత 12 సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం దేశంపై దాడి చేయాలని చూసిన ప్రతి దుష్టశక్తికి గట్టి సమాధానం ఇచ్చింది. ఈ రోజు భారత్ సర్జికల్ స్ట్రైక్‌లు చేసే దేశంగా, ఎయిర్ స్ట్రైక్‌లు చేసే దేశంగా ప్రపంచ దేశాల ముందు సత్తా చాటింది. ఆపరేషన్ సింధూర్ తో దేశ గౌరవాన్ని, జాతీయ భద్రతను కాపాడుతూ పాకిస్తాన్‌కు కూడా తగిన గుణపాఠం చెప్పాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో నక్సలిజాన్ని నిర్మూలించే దిశగా దేశవ్యాప్తంగా కీలక విజయాలు సాధించాం. కాశ్మీర్‌లోని లాల్ చౌక్‌లో ఈ రోజు త్రివర్ణ పతాకం గర్వంగా ఎగురుతోంది. ఒకప్పుడు లాల్ చౌక్‌లో ఒకప్పుడు లాల్ చౌక్‌లో దేశ వ్యతిరేక శక్తులు సవాళ్లు విసిరిన పరిస్థితులు కూడా మనం చూశాం. భారత సైనికులపై దాడులు జరిగినా, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు మౌనంగా ఉండేవి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది.

ఇటీవల జరిగిన గ్లోబల్ AI సమ్మిట్‌కు ప్రపంచ దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. AI రంగంలో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహిస్తుందని వారు స్పష్టంగా విశ్వసించారు. అయితే కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ విజయాన్ని దెబ్బతీయడానికి, దేశ ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించారు. కానీ భారత యువత ఇక అలాంటి దుష్ప్రచారాలకు మోసపోదు. AI, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, డీప్ టెక్ రంగాల్లో భారత్‌ను ప్రపంచ నాయకుడిగా నిలబెట్టేందుకు యువత నరేంద్ర మోదీ నాయకత్వంలో ముందుకు సాగుతోంది.

తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడితే, గత ప్రభుత్వాల పాలనలో అవినీతి పెరిగింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తోంది. ఈ అవినీతి పాలనను గద్దె దించాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై ఉంది. మతం ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్న

ప్రయత్నాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు వారికి సంపూర్ణంగా అందాలి. వారి హక్కులకు భంగం కలిగే విధంగా మతం లేదా ఇతర ప్రాతిపదికలపై రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బిజెపి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి మార్గంలో వేగంగా ముందుకు సాగుతోంది. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. జాతీయ రహదారి–163 కింద యాదాద్రి–వరంగల్ మధ్య 99 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి రూ.1,900 కోట్ల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.770 కోట్లతో పీఎం మిత్రా మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం జరుగుతోంది. కాజీపేటలో రూ.521 కోట్లతో రైల్వే తయారీ యూనిట్ ఏర్పాటు పనులను కూడా నరేంద్ర మోదీ ప్రభుత్వమే ముందుకు తీసుకెళ్తోంది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వరంగల్ ప్రజల చిరకాల ఆకాంక్ష. మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు కలగన్న ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేయలేకపోయాయి. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఈ కలను సాకారం చేస్తోంది. ఈ ప్రాజెక్టు వరంగల్ యువతకు భారీ ఉపాధి అవకాశాలతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది అవుతుంది. వరంగల్‌ను హెరిటేజ్ సిటీ అభివృద్ధి పథకం కింద రూ.196 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. ఆధునిక సౌకర్యాలతో ఈ నగరాన్ని మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దుతాం." అని అన్నారు.

## వరంగల్ గడ్డపై బిజెపి జెండా రెపరెపలు ఖాయం



రాబోయే వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. వరంగల్ భారతీయ జనతా పార్టీకి బలమైన కేంద్రంగా ఉండేదని, గతంలో వరంగల్‌లో మేయర్ పదవిని కూడా దక్కించుకుందని అన్నారు. అయితే చాలాకాలంగా ఎమ్మెల్యే స్థాయిలో గానీ, కార్పొరేషన్ స్థాయిలో గానీ మనకు అవకాశం రాలేదని, ఆ పరిస్థితిని మార్చాల్సిన సమయం ఇప్పుడు వచ్చిందన్నారు. వరంగల్ బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ.. "కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా జి. కిషన్ రెడ్డి బాధ్యతలు నిర్వహించిన సమయంలో వరంగల్ గర్వకారణమైన రామప్ప దేవాలయానికి యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు లభించింది. ఇది వరంగల్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. వరంగల్ నగరంలో కేంద్ర ప్రభుత్వం దాదాపు వెయ్యి కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను చేపట్టింది. ఆసుపత్రుల అభివృద్ధి నుంచి మౌలిక వసతుల బలోపేతం వరకు అనేక రంగాల్లో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోంది. త్వరలోనే కాజీపేటలో రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ లో ఉత్పత్తి ప్రారంభం కానుంది. అదేవిధంగా పీఎం మిత్రా మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం జరుగుతోంది. ఇవన్నీ వరంగల్ అభివృద్ధికి కొత్త దిశను చూపించే ప్రాజెక్టులు.

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల బలోపేతం..ఈ అంశాలపై భారతీయ జనతా పార్టీ నిరంతరం కట్టుబడి పనిచేస్తోంది. వరంగల్ నగరం నిజమైన అభివృద్ధి సాధించాలంటే ప్రస్తుత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి. ఒక వర్షం పడితేనే నగరం మొత్తం నీటమునిగే పరిస్థితి ఉండకూడదు. హైదరాబాద్‌లో ఉన్న అనేక సమస్యలు వరంగల్‌లో కూడా కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత మన అందరిదీ. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భారతీయ జనతా పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తే, కేంద్రంలో అమలవుతున్న అనేక అభివృద్ధి పథకాలను వరంగల్ నగరానికి తీసుకువచ్చి, ఈ నగరాన్ని ఒక అందమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు మేము కృషి చేస్తాం.

## వరంగల్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్

గతంలో పదేళ్లు కాంగ్రెస్, ఆ తర్వాత పదేళ్లు బీఆర్ఎస్, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ వరంగల్ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు. వరంగల్‌లో



బిజెపికి ఎమ్మెల్యేలు, ఎంపీలు లేకపోయినా నరేంద్ర మోదీ ప్రభుత్వం వరంగల్ రూపురేఖలను మార్చడానికి సుమారు రూ.17,000 కోట్ల విలువైన నిధులను మంజూరు చేసిందని వివరించారు. ఈ అభివృద్ధిపై వరంగల్ చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్దకైనా లేదా అంబేద్కర్ చౌరస్తాకైనా తాము బహిరంగ చర్చకు సిద్ధమని, తమ పార్టీ శ్రేణులు పూర్తి వివరాలతో వస్తారని కాంగ్రెస్, బీఆర్ఎస్ అధినాయకత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.

ఎప్పటికీ రాదనుకున్న కాజీపేట రైలు కోచ్ ఫ్యాక్టరీని మోదీ ప్రభుత్వం వరంగల్‌కు తీసుకొచ్చిందని, ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయిన ఈ ఫ్యాక్టరీలో వచ్చే ఏడాది (2027) జనవరి నాటికి కోచ్‌ల తయారీ ప్రారంభం కానుందని తెలిపారు. వరంగల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, ఖాజీపేట–బల్లార్షా మూడో లైన్ కోసం రూ.2,909 కోట్లు మంజూరు చేయడంతో పాటు కాజీపేట–విజయవాడ మూడో లైన్ పనులు కూడా వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయం త్వరలోనే ప్రారంభం కానుందని, అందులో ప్రయాణించే తొలి ప్యాసింజర్‌గా తాను ఉంటానని కిషన్ రెడ్డి ప్రకటించారు.

మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా దేశవ్యాప్తంగా కేంద్రం మంజూరు చేసిన 7 మెగా టెక్స్‌టైల్ పార్కులలో ఒకదాన్ని వరంగల్‌కు కేటాయించామని, అలాగే వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సమ్మక్క–సారక్క గిరిజన విశ్వవిద్యాలయానికి ఈ ఏడాదిలోనే ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా భూమిపూజ చేయనున్నారని తెలిపారు. వీటితో పాటు జిల్లాకు 110 ఎకరాల విస్తీర్ణంలో 77 పీఎం పాఠశాలలు, ఒక MSME టెక్నాలజీ సెంటర్ మంజూరయ్యాయని వెల్లడించారు. వైద్య రంగంలో నగరంలో అత్యుత్తమ వైద్యం కోసం రూ.108 కోట్లతో ఒక క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం పూర్తి కాగా, మరో రూ.130 కోట్లతో ఇంకొక క్రిటికల్ కేర్ బ్లాక్ మంజూరై పనులు జరుగుతున్నాయన్నారు.

## కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి నిలదీయాలి!



ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి నిలదీయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వరంగల్ ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం హైదరాబాద్ తరువాత అత్యధికంగా నిధులిచ్చింది వరంగల్ కార్పొరేషన్ కేనని చెప్పారు. అయినా ఆ నిధులన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు దోచుకుతిన్నారని మండిపడ్డారు. స్మార్ట్ సిటీ నిధులన్నీ నాటి బీఆర్ఎస్ నేతలు స్వాహా చేశారన్నారు. అందుకే చినుకు పడితే వరంగల్ మునిగిపోయే దుస్థితి ఏర్పడిందన్నారు. ఈసారి వరంగల్ కార్పొరేషన్ లో మేయర్ పీఠాన్ని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని చెప్పారు. వరంగల్ లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగిన పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆ పైస్థాయి నాయకులు సమావేశానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. "గత మున్సిపల్ ఎన్నికలకు ముందు సర్వే చేస్తే వరంగల్ లో ఒక్క సీటు మాత్రమే గెలిచే అవకాశముందని రిపోర్ట్ వచ్చింది. ఆ తరువాత 10కి పైగా గెలిచాం. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 26 సీట్లు పక్కా గెలుస్తాయి. మరో 12 సీట్లు గెలిచే అవకాశముంది. ఇంకా కొంచెం కష్టపడితే మరో 20 సీట్లు గెలుస్తామని రిపోర్ట్ వచ్చింది. మొత్తంగా వరంగల్ పై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం." అని బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ■

# జెన్ జీ అంటే దేశాన్ని నిర్మించేవారు!




కొన్ని ప్రతిపక్ష శక్తులు ఇతర దేశాల్లోని 'జెన్ జీ' (Gen Z) ఉద్యమాలను గుడ్డిగా కాపీ కొడుతూ ఇక్కడి యువతను రెచ్చగొట్టాలని చూస్తున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపించారు. అయితే, భారతీయ యువత అరాచకత్వాన్ని నమ్మదని, దేశ నిర్మాణాన్ని (Nation-building) బలంగా నమ్ముతుందని అన్నారు. 'జెన్ జీ' (Gen Z) అంటే దేశాన్ని ముక్కలు చేయాలనే 'తుక్డే-తుక్డే' మనస్తత్వం కాదన్నారు. విదేశీ శక్తులు లేదా ప్రతికూల అజెండాలు భారతదేశ భవిష్యత్తును శాసించడాన్ని భారతీయ యువత ఎప్పటికీ అనుమతించదని అన్నారు. ఒకప్పుడు కశ్మీర్ యువత అనగానే రాళ్లు రువ్వే దృశ్యాలు గుర్తుకొచ్చేవని, కానీ మోదీ పాలనలో కశ్మీర్ యువత విద్య, క్రీడలు, దేశ సేవలో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ రోజు కశ్మీర్ యువత క్రికెట్ మైదానాల్లో రాణిస్తూ, రంజీ ట్రోఫీల్లో పోటీ పడుతూ దేశం గర్వపడేలా చేస్తున్నారన్నారు.

నిజమైన జెన్ జీ (Gen Z) అంటే.. రాళ్లు రువ్వేవాడు కాదు, దేశాన్ని నిర్మించేవాడు! భారతీయ యువత అంటే సరికొత్త ఆవిష్కరణలు, సాంకేతికత, అచంచలమైన ఆత్మవిశ్వాసం, దేశ ప్రగతిలో భాగస్వామ్యం. ఈ దేశ యువతకు ప్రధాని మోదీ ఇచ్చిన గొప్ప బహుమతి – 'ఆత్మవిశ్వాసం'. "జీవితాన్ని కేవలం మూడు వాక్యాలలో అర్థం చేసుకోవచ్చు. గతం అనేది ఒక చరిత్ర.. అది మనల్ని ఇక్కడి వరకు నడిపించింది. వర్తమానం అనేది ఒక పోరాటం.. దానిని మనం నిరంతరం కొనసాగించాలి. భవిష్యత్తు అనేది ఒక బాధ్యత.. దానిని మనం పూర్తి ఆత్మవిశ్వాసంతో ముందుకు తీసుకెళ్లాలి." అంటూ జీవితంలో ఎప్పుడూ షార్ట్‌కట్స్ (అడ్డదారులు) వద్దని సూచించారు. దీర్ఘకాలిక లక్ష్యంతో, సంపూర్ణ అంకితభావంతో కష్టపడుతూ, స్పష్టమైన ఆశయంతో దేశ ప్రగతికి తోడ్పడేవారికే విజయం దక్కుతుందని నితిన్ నబీన్ యువతకు సందేశమిచ్చారు.

మూడు రోజుల తెలంగాణ పర్యటనలో భాగంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ "వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాన్ క్లేవ్"లో విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. జూన్ 29న బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఘట్కేసర్ లోని విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన ఈ కార్యక్రమంలో నితిన్ నబీన్ విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు వివరణాత్మకంగా, విశ్లేషణాత్మకంగా సమాధానాలు ఇచ్చారు. అందులో కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు–సమాధానాలు చూద్దాం.

**ఇంత చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం గురించి మీ అభిప్రాయం ఏమిటి?**

జ: నా తండ్రి మరణం తర్వాత అనుకోకుండా నేను రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయ జీవితం ప్రారంభ దశలో నేను కూడా ఎలా ముందుకు సాగాలి అనే సందేహాలను ఎదుర్కొన్నాను. కానీ కాలక్రమేణా ఒక ముఖ్యమైన విషయం నేర్చుకున్నాను.. జీవితంలో షార్ట్‌కట్స్ అనేవి ఉండవు. జీవితం వేగాన్ని పరీక్షించే పోటీ కాదు. అది సహనాన్ని పరీక్షించే ప్రయాణం. నేను ఎలాంటి అసాధారణమైన పని చేయలేదు, ప్రత్యేకంగా ఏదీ చేయలేదు. కేవలం నిబద్ధతతో, నిజాయితీతో, నిరంతర కృషితో నా బాధ్యతలను నిర్వర్తించాను. ఒక సాధారణ కార్యకర్తగా ప్రారంభమై, అధ్యక్షుడి స్థాయికి చేరిన నా ప్రయాణం నాకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పింది. మీరు మీ బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తే, పార్టీ మీ కృషిని గుర్తించి సరైన స్థాయికి తీసుకెళ్తుంది. యువతకు నేను చెప్పదలచుకున్న సందేశం ఒక్కటే.. మీ ప్రత్యేకత పట్ల నమ్మకం కలిగి ఉండండి. చాలాసార్లు సమాజ ఒత్తిడి వల్ల మనం నిర్ణయాలు తీసుకుంటాం. కానీ మీపై, మీరు ఎంచుకున్న మార్గంపై విశ్వాసం కలిగి ఉండటం అత్యంత ముఖ్యం. ఈ మాటలు కేవలం రాజకీయాలకు మాత్రమే పరిమితం కావు. జీవితంలో మీరు ఏ రంగాన్ని ఎంచుకున్నా, ఇవి మీకు మార్గదర్శకంగా నిలుస్తాయి.

**రెండేళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది. దీనిని మీరు ఎలా చూస్తున్నారు?**

జ: ఒకప్పుడు యువత తమ హక్కులు, అవకాశాల గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండేవారు కాదు. కానీ సాంకేతికత విస్తరించడంతో, ముఖ్యంగా కంప్యూటర్లు, ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత, యువతలో అవగాహన పూర్తిగా మారిపోయింది. గతంలో రాజకీయ నాయకులు ఎన్నో హామీలు ఇచ్చేవారు. ఎన్నికలు ముగిశాక ప్రజలు వాటిని మర్చిపోయేవారు. కానీ నేటి యువత అప్రమత్తంగా, సమాచారంతో, స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. వారికి ఇచ్చిన ప్రతి హామీ గుర్తుంటుంది. గతంలో కొందరు రాజకీయ నాయకులు ఎన్నికలను ఒక తాత్కాలిక అవకాశంగా మాత్రమే చూసేవారు. ఓట్లు సాధించేందుకు పెద్ద పెద్ద హామీలు ఇచ్చేవారు. కానీ బిజెపి అలాంటిది కాదు. మేం సాధించగలిగిన వాటినే హామీ ఇస్తాం. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సంపూర్ణ నిబద్ధతతో పని చేస్తాం. అందుకే నేడు దేశవ్యాప్తంగా ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం గురించి, వికసిత భారత్ గురించి మాట్లాడుకుంటున్నారు. ఎందుకంటే ఆయన రాజకీయ దృక్పథం ఖాళీ హామీలపై కాదు.. బాధ్యత, ఫలితాల సాధన, దూరదృష్టిపై ఆధారపడి ఉంది.

**మా తరం ఎక్కువగా మోదీ ప్రభుత్వాన్నే చూసింది. 2014కి ముందు పరిస్థితి ఎలా ఉండేది? అప్పటి నుంచి ఇప్పటివరకు ఏ మార్పు వచ్చింది?**

జ: 2014 ముందు యువతలో నిరాశ, అనిశ్చితి ఎక్కువగా కనిపించేది. ఎటు చూసినా ప్రతికూల వాతావరణమే కనిపించేది. ఉగ్రవాద దాడులు, అవినీతి, విధానపరమైన స్తబ్దత, స్పష్టమైన దిశ లేకపోవడం. దేశానికే దిశ లేని పరిస్థితులు ఉండడంతో యువత కూడా తమ భవిష్యత్తుపై అనిశ్చితిలో ఉండేవారు. ఒక కుటుంబానికి నాయకత్వం వహించే వ్యక్తికే స్పష్టమైన దిశ లేకపోతే, ఆ కుటుంబంలోని పిల్లలు కూడా ఆత్మవిశ్వాసం కోల్పోతారు. అదే విధంగా, దేశ నాయకత్వంలో స్పష్టత లేకపోతే యువతలో కూడా అయోమయం పెరుగుతుంది. కానీ నేడు ఆ నిరాశ ఆశగా మారింది. అనిశ్చితి ఆత్మవిశ్వాసంగా మారింది. భారతదేశానికి ఇప్పుడు దృఢమైన, నిర్ణయాత్మక నాయకత్వం ఉంది. ఇలాంటి మార్పును మనం రాష్ట్రాల్లో కూడా చూశాం. బీహార్ లో 2005 తర్వాత నితీష్ కుమార్ నాయకత్వంలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయి. కారణం ఏంటంటే బలమైన, నిర్ణయాత్మక నాయకత్వం. నాయకత్వం బలంగా ఉంటే మార్పు సాధ్యమవుతుందని ఇది నిరూపించింది.

ప్రపంచవ్యాప్తంగా కూడా దేశాలు ఒకే జాతీయ లక్ష్యంతో ఐక్యంగా ముందుకు సాగినప్పుడు అభివృద్ధి సాధించాయి. అమెరికా ఒక స్పష్టమైన జాతీయ దృక్పథంతో అభివృద్ధి చెందింది. చైనా కూడా స్పష్టమైన దిశ, సమిష్టి లక్ష్యంతో ముందుకు వెళ్లింది.

భారత చరిత్రలో కూడా దేశాన్ని, సమాజాన్ని కలుపుకొని నడిపిన రాజులు, నాయకులే విజయాన్ని సాధించారు. నేడు స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారిగా నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశమంతా ఒకే లక్ష్యంతో ముందుకు సాగుతోంది– 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణం. 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణం అనే ఏకైక లక్ష్యంతో దేశమంతా ముందుకు సాగుతోంది. 2014 తర్వాత వచ్చిన మార్పు కేవలం మోదీ నాయకుడిగా ఉండటం వల్ల మాత్రమే కాదు; దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడం, ప్రజల్లో ఆశావాదాన్ని నింపడం, అభివృద్ధి చెందిన భారతదేశం వైపు నడిపించడం వల్ల కూడా సాధ్యమైంది.

**ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్థానం మరింత బలపడింది. నేటి గ్లోబల్ వేదికపై భారతదేశ పాత్రను మీరు ఎలా చూస్తున్నారు?**

జ: ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశపు ప్రాచీన నాగరికత గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. దీనికి ఉత్తమ ఉదాహరణ యోగా. మోదీ నాయకత్వంలో యోగా ప్రపంచం నలుమూలలకు చేరుకుంది. దాంతో భారతీయ సంస్కృతి, విలువలు, నాగరికత గురించి ప్రపంచం మరింత లోతుగా తెలుసుకుంది. భారతదేశం దిశానిర్దేశం చేయగల శక్తిగా ఎదిగిందని ప్రపంచం గ్రహించింది. గ్లోబల్ వ్యవహారాల్లో భారత్ ఇక కేవలం పాల్గొనే దేశం మాత్రమే కాదు; ప్రపంచం శ్రద్ధగా వినే దేశంగా మారింది. కొన్ని సంవత్సరాల క్రితం ఒక ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అమెరికాకు వెళ్లాను. అక్కడ అనేక మంది ప్రముఖులతో మాట్లాడే అవకాశం వచ్చింది. ఆ సమయంలో అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రాతినిధ్యం, ప్రభావం ఇప్పటిలా బలంగా ఉండేది కాదు. కానీ నేడు, మోదీ నాయకత్వంలో భారతదేశం సాధించిన ప్రగతి వల్ల మన దేశ గౌరవం ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానానికి చేరింది.

యుద్ధ పరిస్థితుల్లో ఉన్న ఉక్రెయిన్, రష్యా మధ్య భారతీయుల సురక్షిత తరలింపునకు మన ప్రధానమంత్రి రెండు దేశాలతోనూ మాట్లాడారు. ఇది నూతన భారతదేశ శక్తి, గౌరవానికి నిదర్శనం. 2011లో నేను బిజెపి యువమోర్చాలో పని చేసినప్పుడు, లాల్ చౌక్ లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడానికి వెళ్లాం. ఆ సమయంలో అక్కడ జాతీయ జెండాను ఎగరవేయడం శాంతిభద్రతలకు భంగం కలిగిస్తుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. కానీ 2014 తర్వాత దేశమంతా కశ్మీర్ లోని లాల్ చౌక్ వద్ద త్రివర్ణ పతాకం గర్వంగా ఎగురుతున్న దృశ్యాన్ని చూసింది. ఇదే పరివర్తన. మోదీ నాయకత్వంలో భారతదేశం సాధించిన గొప్ప పరివర్తన ఇదే.

**ప్రధాని నరేంద్ర మోదీ ఒకసారి "నితిన్ నబీన్ నా బాస్" అని అన్నారు. ప్రధానమంత్రితో మీ అనుబంధాన్ని వివరించగలరా?**

జ: నరేంద్ర మోదీ ఆ మాట చెప్పినప్పుడు, అది బిజెపి సంస్కృతి, ఆత్మను ప్రతిబింబించింది. ఆయన చెప్పాలనుకున్న సందేశం ఏమిటంటే.. ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కూడా ఒక కార్యకర్తగా పార్టీ అధ్యక్షుడి మార్గదర్శకత్వంలో పనిచేస్తారు.ఇదే మా వ్యవస్థ బలం.దీనిని క్రికెట్‌తో పోల్చవచ్చు. సచిన్ టెండుల్కర్ గొప్ప క్రీడాకారుడు. అయినప్పటికీ, ఆయన వేర్వేరు కెప్టెన్ల నాయకత్వంలో సంపూర్ణ క్రమశిక్షణతో, జట్టు భావనతో ఆడారు. అదేవిధంగా బిజెపిలో ప్రతి ఒక్కరూ ఎంత సీనియర్ అయినా సరే.. పార్టీ పట్ల గౌరవంతో, క్రమశిక్షణతో, సంపూర్ణ నిబద్ధతతో పని చేస్తారు.

**యువత రాజకీయాల్లోకి రావడంపై మీ అభిప్రాయం..?**

జ: నేటి రాజకీయాలు చాలా మారిపోయాయి. రాజకీయాలపై పూర్తిగా ఆధారపడే స్థితిలో ఉండకూడదు. ముందుగా స్పష్టమైన లక్ష్యంతో రాజకీయాల్లోకి రావాలి. నరేంద్ర మోదీ కూడా ఒక లక్ష మంది యువత రాజకీయాల్లోకి రావాలని, అలాగే మరింత మంది మహిళలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అయితే వారు ఒక స్పష్టమైన లక్ష్యంతో రావాలి.. షార్ట్‌కట్స్ కోసం కాదు, వ్యక్తిగత లాభం కోసం కాదు, సమాజం–దేశ సేవ కోసం రావాలి. రాజకీయాలను క్రికెట్ పిచ్‌తో కూడా పోల్చవచ్చు. పిచ్‌పై ఎక్కువసేపు నిలబడే ఆటగాడు ఆటను బాగా అర్థం చేసుకుని, చివరికి అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాడు.అదేవిధంగా రాజకీయాల్లో సహనం, నిబద్ధత, స్థిరత్వం ఎంతో ముఖ్యమైనవి. కేవలం

చివరి ఓవర్లలో సిక్సర్లు కొట్టాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి రావద్దు. ముందుగా పిచ్‌పై నిలబడాలి, సవాళ్లను ఎదుర్కోవాలి, మీ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. ఆ తర్వాతే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారు. కాబట్టి నా యువ మిత్రులకు నేను చెప్పదలచుకున్న స్పష్టమైన సందేశం ఏంటంటే.. రాజకీయాల్లోకి రావాలనుకుంటే, ఒక లక్ష్యంతో రండి. సహనంతో రండి. షార్ట్‌కట్స్ కోసం మాత్రం ఎప్పుడూ చూడవద్దు.

**తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్టార్టప్‌లకు ఎలాంటి అవకాశాలు ఉంటాయి?**

జ: మన దేశంలో స్టార్టప్‌ల అభివృద్ధికి సహజసిద్ధమైన ఎకోసిస్టమ్ ఉన్న కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. హైదరాబాద్ వాటిలో ఒకటి. గత 12 ఏళ్లలో భారత్ అద్భుతమైన స్టార్టప్ విప్లవాన్ని చూసింది. నేడు దేశంలో సుమారు 2.5 లక్షల స్టార్టప్‌లు, 100కు పైగా యూనికార్న్ సంస్థలు ఉన్నాయి. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. ప్రధాని నరేంద్ర మోదీ యువత ఆలోచనా విధానాన్ని మార్చడం వల్లే ఇది సాధ్యమైంది. ఒకప్పుడు ఎక్కువ మంది యువత ఉద్యోగం సంపాదించడం గురించే ఆలోచించేవారు. కానీ నేడు భారత యువత మరింత పెద్ద కలలు కంటోంది. ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తలుగా ఎదగడం, ఇతరులకు అవకాశాలు సృష్టించడం గురించి ఆలోచిస్తోంది. అంటే యువత ఆలోచనా విధానం ఉద్యోగం కోరేవారి స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించేవారి స్థాయికి మారింది.

**క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై బిజెపి విజన్ ఏమిటి?**

జ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, 'ఖేలో ఇండియా' (Khelo India) వంటి విప్లవాత్మక కార్యక్రమాల ద్వారా క్రీడలకు దేశంలో అపూర్వమైన ప్రోత్సాహం లభించింది. ఈ పథకాలు క్రీడాకారులకు ఏదో ఒక విభాగంలో మాత్రమే కాకుండా.. వారి క్రీడా ప్రయాణంలో ప్రతి దశలోనూ అండగా నిలుస్తున్నాయి. శిక్షణ, కోచింగ్, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, క్రీడా పరికరాల సరఫరా నుండి అంతర్జాతీయ స్థాయి పోటీల సన్నద్ధత వరకు అన్ని రకాలుగా పూర్తి మద్దతును అందిస్తున్నాయి. వివిధ క్రీడలలో రాణిస్తున్న అథ్లెట్ల కోసం ఒక పటిష్టమైన శిక్షణా విధానాన్ని, సహాయక వ్యవస్థను ఇవి నిర్మించాయి. గతంలో కామన్వెల్త్ గేమ్స్ కావచ్చు, ఒలింపిక్స్ కావచ్చు.. భారతదేశానికి వచ్చే పతకాల సంఖ్య చాలా పరిమితంగా ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారుతోంది. మెరుగైన క్రీడా మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ శిక్షణ, క్రీడాకారులపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా భారతదేశం క్రీడారంగంలో ఒక బలమైన శక్తిగా ఎదుగుతోంది. గ్రామీణ, క్షేత్రస్థాయి నుండి క్రీడా ప్రతిభను గుర్తించడం, వారికి సరైన వసతులు, శిక్షణ కల్పించడం, ప్రతి యువ అథ్లెట్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి దేశం గర్వించేలా చేసేందుకు సమాన అవకాశాలు కల్పించడమే బిజెపి ముఖ్య ఉద్దేశం, దూరదృష్టి.

**వికసిత భారత్ నిర్మాణంలో యువత పాత్ర ఏమిటి?**

జ: భారతదేశంలో ఉన్న యువ జనాభా శక్తి మన దేశానికి అతిపెద్ద బలం. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2047 నాటికి 'వికసిత భారత్' నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు స్పష్టమైన దూరదృష్టితో పని చేస్తున్నారు. 'స్టార్టప్ ఇండియా' వంటి విప్లవాత్మక కార్యక్రమాలు, మరెన్నో పథకాల ద్వారా, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణ ప్రయాణంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు మోదీ అనేక అవకాశాలను సృష్టించారు. జీవితం అనేది ఏదో ఒకసారి చేసే ప్రయోగం కాదు. మనం ఒక స్పష్టమైన ఆలోచనను, ఒక లక్ష్యాన్ని ఎంచుకుని, దాని కోసం సంపూర్ణ అంకితభావం, నిబద్ధతతో శ్రమించాలి. నేటి యువత తమపై తాము నమ్మకం కలిగి ఉండాలి. వారు కష్టపడి పని చేస్తూ, లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించాలి. తాము కేవలం భారతదేశ వృద్ధి వల్ల ప్రయోజనం పొందే లబ్ధిదారులు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును నిర్మించే క్రియాశీలక భాగస్వాములని బలంగా విశ్వసించాలి. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం కేవలం మానవ వనరుల శక్తి స్థాయి నుండి ఒక పటిష్టమైన తయారీ రంగ శక్తిగా ఎదుగుతోంది. నేడు భారత యువత "మేము నవభారతాన్ని నిర్మిస్తాం" అనే పూర్తి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారు.

**డ్రగ్స్ కల్చర్ బారిన పడుతున్న యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి?**

జ: జీవితం అనేది భగవంతుడు ఇచ్చిన ఒకే ఒక్క అద్భుతమైన అవకాశం. మత్తు పదార్థాలకు (Drugs) బానిసలై దానిని పాడుచేసుకోవద్దు, మీ భవిష్యత్తును నాశనం

చేసుకోవద్దు. భారత యువత సామర్థ్యంపై ఎవరికీ ఎలాంటి సందేహాలు లేవు. మన యువతకు దేశాన్ని నిర్మించే అద్భుతమైన ప్రతిభ, శక్తి ఉన్నాయి. కానీ ఈ సామర్థ్యాన్నంతటినీ నిర్వీర్యం చేయగల ప్రమాదకరమైన మహమ్మారి ఏదైనా ఉందంటే అది డ్రగ్స్ మాత్రమే. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధ ప్రాతిపదికన పోరాటం జరుగుతోంది. ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదు. యువతకు నేను ఇచ్చే సందేశం చాలా సుస్పష్టం– మిమ్మల్ని ఎంతో నమ్ముకున్న మీ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకండి. మీ కుటుంబానికి, సమాజానికి, దేశానికి ద్రోహం చేయకండి. మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండండి ('Say No to Drugs'). మనమంతా కలిసికట్టుగా ఈ డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా సమూలంగా నిర్మూలిద్దాం.

**గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేయలేదు. ఈ అంశంపై బిజెపి అభిప్రాయం ఏమిటి?**

జ: ఈ అంశంపై నా అభిప్రాయం చాలా స్పష్టంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ఈ విధంగా మధ్యలో వదిలేయకూడదు. విద్య అనేది రాజకీయాల కోసం ఆడుకునే విషయం కాదు. అనేక కుటుంబాలకు ఉన్నత విద్య అనేది తమ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది. ఫీ రీయింబర్స్‌మెంట్ ఆలస్యం కావడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు నేరుగా ప్రభావితమవుతున్నాయి. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి గట్టిగా నిలదీస్తుంది. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు మా గొంతెత్తుతాం, ఆందోళనలు చేస్తాం, పోరాడుతాం. పాలనలో స్పష్టమైన ఆలోచన, దృఢమైన నిబద్ధత ఉండాలి. నరేంద్ర మోదీ ఒక హామీ ఇస్తే, దానిని తప్పకుండా అమలు చేస్తారు. దీనికి 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' ఒక గొప్ప ఉదాహరణ. ఇది పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చింది. ఒకప్పుడు పేదలు బ్యాంక్‌లోకి వెళ్లి ఖాతా తెరవడం అనేది ఊహకు కూడా అందదు. కానీ నేడు కోట్లాది బ్యాంక్ ఖాతాలు ప్రారంభమయ్యాయి. అందులో మహిళల పేర్లతో పెద్ద సంఖ్యలో ఖాతాలు ఉన్నాయి. ఒకప్పుడు దిల్లీ నుంచి రూ.1 పంపితే కేవలం 15 పైసలే లబ్ధిదారునికి చేరుతాయని గత కాంగ్రెస్ ప్రధాని చెప్పేవారు. కానీ నేడు జన్ ధన్ అకౌంట్లు, నగదు బదిలీ (DBT) వ్యవస్థల వల్ల రూపాయికి రూపాయి నేరుగా పేదలకే చేరుతోంది. అమలుకు నోచుకోని హామీలు, స్పష్టమైన, నిబద్ధతతో కూడిన పాలన మధ్య ఉన్న తేడా ఇదే.

**నేను 2028లో మొదటిసారిగా ఓటు వేయబోతున్నాను. నేను బిజెపికే ఎందుకు ఓటు వేయాలి?**

జ: ఎందుకంటే బిజెపి సిద్ధాంతం స్పష్టమైనది, మా విధానాలు స్పష్టమైనవి, మా ఉద్దేశం పారదర్శకమైనది. మా ఏకైక సిద్ధాంతం– 'దేశమే ప్రథమం' (Nation First). బిజెపి నిఘంటువులో ఎల్లప్పుడూ.. "దేశమే ముందు, పార్టీ తర్వాతే, వ్యక్తిగత ప్రయోజనం చివరన" (Nation First, Party Next, and Self Last). నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు, గౌరవం గణనీయంగా పెరిగాయి. ఎందుకంటే మా ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ స్పష్టత, నిబద్ధత, జాతీయ ప్రయోజనాలే కేంద్ర బిందువుగా ఉంటాయి. స్పష్టమైన సిద్ధాంతం, పారదర్శకమైన విధానం, ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయడంపైనే మేం సంపూర్ణంగా విశ్వాసం ఉంచుతాం.

**రాజకీయ నాయకులపై నమ్మకం లేని యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి?**

జ: నేటి యువతలో చాలామందికి రాజకీయ నాయకులపై సందేహాలు, అపనమ్మకం ఉన్నాయని నేను అర్థం చేసుకోగలను. రాజకీయాలలో వివిధ కాలాల్లో రకరకాల మార్పులు వచ్చాయి. ఒకప్పుడు, ముఖ్యంగా 1980వ దశాబ్దానికి ముందు, నేటి కాలంతో పోలిస్తే ప్రజలకు సమాచారం తెలుసుకునే అవకాశాలు ఇంతలా ఉండేవి కావు. కానీ నేడు, రాజకీయం, రాజకీయ నాయకులపై ప్రజల్లో ఉన్న అవగాహన అత్యున్నత స్థాయికి చేరింది. నేటి యువత పూర్తి సమాచారంతో, అప్రమత్తంగా ఉంటూ, ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉన్నారు. ఎలాంటి హామీలు ఇస్తున్నారనేది వారికి తెలుసు, అదే సమయంలో ఆ హామీలు నెరవేరుతున్నాయా లేదా అనేది కూడా వారు నిశితంగా గమనిస్తున్నారు.

ప్రస్తుత కాలంలో ప్రతి రాజకీయ నాయకుడు ఒక విషయాన్ని తప్పకుండా గ్రహించాలి.. ప్రజలు తమను ఖచ్చితంగా జవాబుదారీగా (Accountable) నిలబెడతారు. మీరు ఎలాంటి హామీ ఇచ్చినా, రేపు ప్రజలు దాని గురించి నిలదీసి ప్రశ్నలు అడుగుతారు. ■

# తెలంగాణ కాంగ్రెస్‌లో చిచ్చు రేపిన 'యాదాద్రి' ఆలయ ట్రస్ట్ బోర్డు

• ప్రవీణ్

తెలంగాణలోని ప్రముఖ ఆలయమైన యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల నియామకం కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రాజేసింది. చైర్మన్, సభ్యుల నియామకంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని సొంత పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ నేతలను పక్కనపెట్టి ఎక్కడి నుంచో వచ్చిన వారికి పదవులు ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలకు కూడా సమాచారం ఇవ్వకుండా నియమించడంపై మరింతగా మండిపడుతున్నారు. అంతకు రెండు రోజుల క్రితమే నల్గొండలో కార్యక్రమాలకు ముఖ్యమంత్రి వచ్చారని, ఆ సందర్భంగా ప్రజాప్రతినిధులకు మాటమాత్రంగా కూడా చెప్పలేదని వాపోతున్నారు. చివరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుటుంబ సభ్యులతో వ్యక్తిగత లండన్ పర్యటనలో ఉంటే, ఆమెను కూడా సంప్రదించలేదు. బోర్డు ఏర్పాటు చేసిన మరుసటి రోజు హైదరాబాద్ చేరుకున్న సురేఖ ఆ మరుసటి రోజు జరిగిన మంత్రివర్గ సమావేశానికి హాజరు కాలేదు. దేవాదాయ శాఖ మంత్రిగా తనకు తెలియకుండానే యాదగిరిగుట్ట దేవాలయ ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడంపై ఆమె అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తుంది. లండన్ నుంచి తిరిగొచ్చిన ఆమెకు బోర్డు ఏర్పాటు విషయం తెలియగానే సీఎం రేవంత్‌రెడ్డిపై తీరుపై తన సన్నిహితుల వద్ద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దేవాదాయ శాఖ మంత్రినైన తనకు ఒక్కమాట కూడా చెప్పకుండానే నిర్ణయం తీసుకోవడంపై ఆమె మనస్తాపం చెందినట్టు చర్చ జరుగుతున్నది. తనకు విలువలేని చోట, తన నిర్ణయాలను పట్టించుకోని చోట తాను ఉండాలనుకోవడం లేదని తెగేసి చెప్పినట్టు సమాచారం. అందుకే ఎంతమంది చెప్పినా, మంత్రులు ఫోన్లు చేసినా క్యాబినెట్ భేటీకి వచ్చేందుకు ఆమె ససేమిరా అన్నట్టు తెలిసింది.

పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు స్వయంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బహిరంగంగానే బోర్డు ఏర్పాటు చేసిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. యాదాద్రి బోర్డు ఏర్పాటుతో మరోసారి అసలు కాంగ్రెస్, వలస కాంగ్రెస్ వివాదం తెరపైకి వచ్చింది. పదవుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సీనియర్ నేతలను, సొంత పార్టీ నేతలను పక్కనబెట్టి.. ఎవరికో పదవులు కట్టబెట్టడంపై మండిపడుతున్నారు. ఏ ప్రాతిపదికన బోర్డు సభ్యులను నియమించారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సోదరుడైన ప్రముఖ ఔషధాల తయారీ కంపెనీ ఎంఎస్ఎన్ గ్రూప్ చైర్మన్, ఎండీ మన్నె సత్యనారాయణ రెడ్డి చైర్మన్‌గా మరో 17 మంది సభ్యులతో ప్రభుత్వం బోర్డు ఏర్పాటు చేసింది. చిరంజీవి సతీమణి కొణిదెల సురేఖ, మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ కుమారుడు విజయేందర్ గౌడ్‌లను సభ్యులుగా నియమించడం వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. వినోద్ వెంకటస్వామిని ఈ బోర్డులో సభ్యునిగా చేయడం పట్ల కాంగ్రెస్ వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి.

"యాదగిరి గుట్ట ఆలయ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు అంతా ఏకపక్షం. నా నియోజకవర్గమైన మునుగోడు ఆలయం ఉన్న యాదాద్రి జిల్లాలోకే వస్తుంది. అయినా కనీసం నన్ను సంప్రదించలేదు" అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతా కొత్త వాళ్లదే హవా నడుస్తున్నదని, అసలు కాంగ్రెస్ వారు ఎక్కడ? అంటూ నర్మగర్భ విమర్శలు గుప్పించారు. ఒరిజినల్ కాంగ్రెస్ వాళ్లు, ఒరిజినల్‌గా తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లందరూ పార్టీలో రోజురోజుకూ కనుమరుగు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో అందరూ సీనియర్ నేతలే ఉన్నారు కానీ, పార్టీని ఎలా నడుపాలో తెల్వదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం అనేది ప్రజల కోసం పని చేయకుండా, షో ఆఫ్ చేస్తే ఎలా? అని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేస్తేనే ప్రజలకు నచ్చుతుందని హితవు పలికారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమర్థించడం సంచలనంగా మారింది. పార్టీలకు అతీతంగా బోర్డు సభ్యుల నియామకం జరిగినప్పటికీ.. ముందుగా ఆ జిల్లా నేతలతో చర్చించాలనే అంశంపై తాను ఏకీభవిస్తున్నట్టు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.■

# కల్తీ ఆహారానికి కేరాఫ్‌గా హైదరాబాద్!

హైదరాబాద్‌ను అంతర్జాతీయ మహానగరంగా మారుస్తున్నామని గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దేశ విదేశాలలో ప్రచారం చేసుకొంటున్నాయి. అయితే, ఆహార భద్రత విషయంలో మాత్రం నగరం అట్టడుగు స్థాయికి పడిపోతుంది. కల్తీ ఆహార పదార్థాలు విచ్చలవిడిగా ప్రజలు చేరుతున్నాయి. ప్రపంచ రుచుల రాజధానిగా వెలిగిపోతున్న హైదరాబాద్ ప్రస్తుతం ఆహార పరిశుభ్రత విషయంలో దేశంలోని మెట్రో నగరాల జాబితాలో అట్టడుగు స్థానానికి పడిపోయింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ అఫ్ ఇండియా (FSSAI) తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఈ దారుణమైన పరిస్థితులను స్పష్టం చేశాయి. నాణ్యత కంటే లాభాలే పరమావధిగా భావిస్తున్న కొందరు వ్యాపారులకు సర్వత్రా అవినీతిమయమైన ప్రభుత్వ యంత్రాంగం తోడు కావడంతో నగర ప్రజల ఆరోగ్యం విలవిలలాడుతోంది. బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్ మసకబారుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మంత్రులు గాని, ప్రజా ప్రతినిధులు గాని అంతులేని కల్తీ ఆహార పదార్థాల గురించి పట్టించుకోవడం లేదు.

సాధారణంగా హైదరాబాద్ అనగానే నోరూరించే ఇరానీ చాయ్, ఘుమఘుమలాడే హలీమ్ రుచులు గుర్తొస్తాయి. గ్లోబల్ ఫుడ్ మ్యాప్ టేస్ట్ అట్లాస్ జాబితాలో ప్రపంచంలోనే 50వ ఉత్తమ ఆహార నగరంగా నిలిచిన ఘనత భాగ్యనగరానిది. కానీ ఆ రంగుల వెనుక ఇప్పుడు భయంకరమైన రోగాల ముప్పు పొంచి ఉందని తెలుసుకొని ప్రజలు విస్తుపోతున్నారు. దేశంలోని ఇతర ప్రధాన మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో ఆహార భద్రతా ప్రమాణాలు అత్యంత దారుణంగా ఉన్నాయి. నగరంలో సుమారు 75,000 ఆహార సంస్థలు నడుస్తుండగా, అందులో కేవలం 25,000 మాత్రమే FSSAI లైసెన్స్ కలిగి ఉన్నాయి. ఈ లైసెన్స్ ఉన్న వాటిల్లో కూడా అధికారికంగా పరిశుభ్రత రేటింగ్ పొందినవి కేవలం 361 (2 శాతం కంటే తక్కువ) మాత్రమే కావడం గమనార్హం. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీ 3,394 రేటింగ్ పొందిన సంస్థలతో అగ్రస్థానంలో నిలవగా, ఐటీ హబ్ బెంగళూరు 2,200 సంస్థలతో రెండో స్థానంలో ఉంది. ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి నగరాలు సైతం వెయ్యికి పైగా హోటళ్లకు హైజీన్ రేటింగ్స్ ఇప్పించి తమ నగర ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపిస్తుంటే హైదరాబాద్‌లో ప్రభుత్వ పెద్దలు ఎవ్వరూ పట్టించుకోక పోవడంతో కేవలం 361 రేటింగ్స్‌తో దేశంలోనే అత్యంత దారుణమైన స్థానంలో నిలిచింది. తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ అధికారులు కేవలం 'సీజనల్'గానే దాడులు చేస్తుంటారా? అనే అనుమానాలు ఈ సందర్భంగా ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

గతంలో ఎప్పటికప్పుడు హోటళ్లు, ఫుడ్ స్టాల్స్‌పై చేసే దాడుల వివరాలను ఫుడ్ సేఫ్టీ కమిషనర్ అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించేవారు. మీడియాకు కనీసం అధికారిక నివేదికలు కూడా ఇవ్వకుండా కేవలం ఈ ఖాతానే సమాచార వనరుగా మార్చారు. అయితే మే 29న నాగోల్‌లోని ఒక నమ్కీన్ తయారీ యూనిట్‌పై దాడి చేసిన వివరాలే ఈ ఖాతాలో చివరి అప్డేట్. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పూర్తిగా లోపించిందనడానికి అధికారుల తీరే నిదర్శనమని, ఈ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో ఆహార భద్రత ఇంతలా క్షీణించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వెనుక పాతబస్తీలో తిష్ట వేసుకున్న రాజకీయ నాయకుల ఒత్తిడులే కారణమా? అనే అనుమానాలు ప్రజలలో కలుగుతున్నాయి.

స్థానిక ఐటీ కారిడార్ పరిసరాల్లోని ప్రముఖ రెస్టారెంట్లలో అపరిశుభ్ర వాతావరణం, ఇతర లోపాలను అధికారులు గుర్తించారు. గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్ పరిసర ప్రాంతాల్లోని హోటళ్లలో సైబరాబాద్ సీఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు తనిఖీలు నిర్వహించారు. ఈ రెస్టారెంట్లలోని కిచెన్లను చూసి అధికారులు సైతం అవాక్కయ్యారు. అపరిశుభ్ర వాతావరణం, నాణ్యత లోపాలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలను గుర్తించిన అధికారులు సంబంధిత యాజమాన్యాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేశారు. గచ్చిబౌలిలోని షా గౌస్ రెస్టారెంట్‌లో వంటగది అంతా ఈగలు ముసిరి అత్యంత

అపరిశుభ్రంగా కనిపించింది. కిచెన్ పరిసరాల్లో డ్రెయిన్లు తెరిచి ఉంచడం, కనీసం లేబుళ్లు కూడా లేని ఆహార పదార్థాలను నిల్వ ఉంచడంపై అధికారులు సీరియస్ అయ్యారు. ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం నిర్వహించిన హైజీన్ రేటింగ్‌లో ఈ హోటల్ కేవలం 65 శాతం స్కోర్ మాత్రమే సాధించడంతో యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు. అదేవిధంగా, హైటెక్ సిటీలోని మెహ్ఫిల్ రెస్టారెంట్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. తడి నేలపైనే ఆహార వ్యర్థాలను పడేయడమే కాకుండా, ఒకవైపు భవన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలోనే రూమాలీ రోటీలను తయారు చేస్తుండటం గమనార్హం. అక్కడి సిబ్బందికి మెడికల్ సర్టిఫికెట్లు కూడా లేకపోవడంతో 67 శాతం స్కోర్ కేటాయించి మెహ్ఫిల్‌కు నోటీసులు జారీ చేశారు.

ఇక మాదాపూర్‌లోని ఐడియల్ కిచెన్ లో తనిఖీలు చేసిన అధికారులకు ఫ్రీజర్‌లోని పిండివంటలపై బొద్దింకలు, మినపప్పులో పురుగులు కనిపించాయి. ముడి పదార్థాల నిల్వలో తీవ్ర లోపాలు ఉన్నట్లు గుర్తించి 67 శాతం స్కోర్‌తో ఆ హోటల్‌కు నోటీసులు ఇచ్చారు. కొండాపూర్‌లోని పాలమూరు గ్రిల్ లో ఏకంగా లేబుల్ ట్యాంపరింగ్ చేయడమే కాకుండా, గడువు ముగిసిన మష్రూమ్స్ (పుట్టగొడుగులు) వాడుతున్నట్లు గుర్తించారు. దీంతో పాత ఆహార పదార్థాలను అక్కడికక్కడే పారవేయించారు. తుప్పు పట్టిన ఫ్రీజర్లు, ఈగలతో దారుణంగా ఉన్న వంటగదిని చూసి నివ్వెరపోయిన అధికారులు 60 శాతం స్కోర్ ఇస్తూ పాలమూరు గ్రిల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. ప్రస్తుత యంత్రాంగంతో నగరంలో ఆహార కల్తీని అరికట్టడం సాధ్యం కావడం లేదని ఉన్నతాధికారులు గ్రహించినట్లున్నారు. అందుకే, తెలంగాణలో ఆహార కల్తీ నియంత్రణ కోసం ఓ సరికొత్త విభాగాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు, డీజీపీ సీవీ ఆనంద్‌ల నేతృత్వంలోని ఉన్నత స్థాయి సమావేశంలో ఇటీవల నిర్ణయించారు. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ విభాగాలను కలిపి ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా ఒకే విభాగాధిపతి పర్యవేక్షణలో ఈ వ్యవస్థ పని చేస్తుంది. ఇందులో ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ సెల్, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. కల్తీ ముఠాలపై ఉక్కుపాదం మోపేందుకు ఎలైట్ ఫోర్స్ గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల నుంచి అనుభవజ్ఞులైన సిబ్బందిని ఎంపిక చేస్తున్నారు. కమాండో తరహా నిఘా విభాగం ద్వారా హోటళ్లు, రెస్టారెంట్లు, తయారీ కేంద్రాలపై ఈ బృందాలు ఆకస్మిక దాడులు నిర్వహిస్తాయి. అయితే ప్రభుత్వ పెద్దలలో రాజకీయ సంకల్పం ఉంటే, రాజకీయ ఒత్తిడులను తట్టుకొనే సామర్థ్యం ఉంటే మాత్రమే ఇటువంటి చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వగలవు. ■



జూన్ 27న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు సమక్షంలో బిజెపిలో చేరిన ఎయిర్‌లైన్ రంగానికి చెందిన ప్రముఖులు హరికృష్ణన్, చంద్ర మోహన్



జూన్ 29న హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, డా. కె. లక్ష్మణ్, చంద్రశేఖర్ తివారీ



తాడిచెర్ల బొగ్గు గనిని సింగరేణికి కేటాయించిన అనంతరం జూలై 9న హైదరాబాద్ చేరుకున్న కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఇతర నేతలు



1975 ఎమర్జెన్సీ కాలంలో తనతో పాటు మీసా చట్టం కింద అరెస్టై, చంచల్‌గూడ జైలులో నిర్బంధ జీవితం గడిపిన మంచేన గుండేరావుని జూలై 7న మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని వారి నివాసంలో కలిసి, పరామర్శించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

# నితిన్ నబీన్ తెలంగాణ పర్యటన చిత్రాలు









Declaration No. K1852/SB/81/2005

R.NI.No.52751/91



‘సెషెల్స్ గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్’ పురస్కారాన్ని అందుకుంటున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**Editor & Publisher:** MANTHRI SRINIVASULU on behalf of Bharateeya Janata Party, Dr Shyam Prasad Mukharji Bhavan,
Opp: Ex- hibition Grounds, Nampally, Hyderabad-500 001.